




నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ప్రకాశం
బాపట్ల

శుక్రవారం | 5 సెప్టెంబరు 2025 | పేజీలు 8


# సూపర్ సిక్స్ పథకాలతో చరిత్ర సృష్టించాం

### ఉచిత బస్సు ప్రయాణంతో మహిళల నమ్మకాన్ని గెలుచాం

### పిట్టలవానిపాలెం వరకు బస్సులో ప్రయాణించిన ఎమ్మెల్యే వేగేశన





బాపట్ల, మేజర్‌న్యూస్: సూపర్ సిక్స్ పథకాలు అమలుతో కూటమి ప్రభుత్వం చరిత్ర సృష్టించిందని బాపట్ల ఎమ్మెల్యే వేగేసిన నరేంద్ర వర్మ రాజు అన్నారు. సూపర్ సిక్స్ హామీల్లో కీలక పథకమైన స్త్రీశక్తి పథకాన్ని విజయవంతంగా అమలు చేసి, మహిళలకు ఆర్థిక భరోసాను చేకూర్చిన కూటమి ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడుకు కృతజ్ఞతలు తెలిపేందుకు బాపట్ల పట్టణంలోని పాత బస్టాండ్ వద్ద నుండి పిట్టలవానిపాలెం వరకు ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మరాజు ఆర్టీసీ బస్సులో ప్రయాణించారు. ఆర్టీసీ బస్సులో మహిళలతో ఉచిత బస్సు ప్రయాణం గురించి ముచ్చటించారు. అనంతరం పిట్టలవానిపాలెం గ్రామంలో స్త్రీ శక్తి విజయోత్సవ ర్యాలీ నిర్వహించి పిట్టలవానిపాలెం సెంటర్ వద్ద "సూపర్ సిక్స్ – సూపర్ హిట్" భారీ బహిరంగ సభలో ఎమ్మెల్యే ప్రసంగించారు. కూటమి ప్రభుత్వం మహిళల ఆర్థికాభివృద్ధి కోసం నిబద్ధతతో పని చేస్తోందని తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే మహిళల అభ్యున్నతి కోసం అనేక సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రవేశపెట్టారని అన్నారు. ఆర్టీసీ బస్సులో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించడంలో సీఎం చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్నారని అన్నారు. సూపర్ సిక్స్ పథకాలు మహిళల అభ్యున్నతిలో అద్భుత ఫలితాలు ఇచాయని అన్నారు. తెలుగుదేశం పార్టీ మహిళల పక్షపాతి అన్న దానికి మిగతా 6లో



# మంత్రి నిమ్మలతో ఎమ్మెల్యే ఏలూరి భేటీ

### వైకాపా ప్రభుత్వంలో నిర్లక్ష్యానికి గురైన స్కీములు

### 49 లిఫ్ట్ ఇరిగేషన్ స్కీములను పునరుద్ధరించాలని వినతి

### 50 వేల ఎకరాలకు నీరందుతుందని వెల్లడి

### గతంలో సీఎం చంద్రబాబు దృష్టికి సమస్య

### సానుకూలంగా స్పందించిన మంత్రి నిమ్మల

**సూర్యప్రతినిధి, ఒంగోలు**

రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామనాయుడుతో గురువారం ఎమ్మెల్యే ఏలూరి సాంబశివ రావు భేటీ అయ్యారు. గత వైసిపి ప్రభుత్వంలో నియోజక వర్గంలోని లిఫ్ట్ ఇరిగేషన్ స్కీములన్ని తీవ్ర నిర్లక్ష్యానికి గురయ్యాయన్నారు. వేలాది ఎకరాలకు సాగునీరు అందించిన స్కీములు కనీస మరమ్మ తులు నోచుకోక శిథిలావస్థకు చేరుకున్నాయని ఎమ్మెల్యే ఏలూరి మంత్రికి వివరించారు. పర్చూరు నియోజక వర్గంలో మొత్తం 49 లిఫ్ట్ ఇరిగేషన్ స్కీములు ఉన్నాయని వీటిలో ఏపి ఎస్ఐడిసి ఆధ్వర్యంలో 37, ప్రైవేట్‌గా 12 లిఫ్ట్ ఇరిగేషన్ స్కీములు ఉన్నాయని పేర్కొన్నారు. వీటి ద్వారా సుమారు 48,373 ఎకరాలకు నీరందుతోందని తెలిపారు. గతంలో ఈ స్కీముల ద్వారా నిర్విరామంగా మీరు అందించినట్లు ఎమ్మెల్యే ఏలూరి పేర్కొన్నారు. గత ఐదేళ్లు ఈ

మిగతా 6లో

# హౌసింగ్ రుణం కోసం ఫోర్జరీ

### తహసీల్దార్ సంతకంపై అనుమానాలు

### బ్యాంకు అధికారులు పోలీసులకు ఫిర్యాదు



కొత్తపట్నం, మేజర్‌న్యూస్ : అదాని ప్రైవేట్ బ్యాంకులో హౌసింగ్ లోన్ ఇప్పించుట కొరకు కొత్తపట్నం మండల తహసీల్దార్ సంతకాన్ని ఫోర్జరీ చేసి తహసీల్దార్ ఎండార్స్మెంట్ లెటర్ ఇచ్చినట్లు సమాచారం. వివరాల్లోకి వెళితే.. అల్లూరు గ్రామానికి చెందిన మేడికొండ పొట్టియ్య, అంకయ్య రుణం కోసం రహీం అనే వ్యక్తిని సంప్రదించగా అతను ఒంగోలు 60 అడుగుల రోడ్డులో ఉన్న ఆదాని ఫైనాన్స్ నందు హౌసింగ్ లోన్ తీసుకోవడం కోసం అదాని ఫైనాన్స్ కంపెనీకి సంబంధించిన ఎంప్లాయ్ స్టీఫెన్‌ను రహీం అనే వ్యక్తి సంప్రదించగా లోను కొరకు కావలసిన డాక్యుమెంట్లు మొత్తం భాష అనే వ్యక్తి ఫోర్జరీ చేసి స్టీఫెన్‌కు ఇచ్చినట్లు సమాచారం. రహీం, స్టీఫెన్ అనే వ్యక్తి అధిక మొత్తంలో వసూలు చేసి భాషని కలవగా సంబంధిత డాక్యుమెంట్స్ కొత్తపట్నం తహసిల్దార్ కె.శాంతి సంతకాన్ని ఫోర్జరీ చేసి స్టాంపును తయారు చేసి ఎండార్స్మెంట్ లెటర్ సిద్ధం చేసి ఆదోని ఫైనాన్సుకు పంపినట్లు తెలిసింది. అయితే ఫైనాన్స్ కంపెనీ సహజంగా లోన్ ఇవ్వడానికి బెన్ఫిషర్ ఇంటికి వెళ్లి ఇంటిని, డాక్యుమెంట్లు పరిశీలన చేసి మంజూరు చేయడం జరుగుతుంది. ఈసారి అలా కాకుండా ఇచ్చిన డాక్యుమెంట్ సరైనదా, కాదా అని తెలుసుకోవడం కోసం ఫైనాన్స్ కంపెనీ యాజమాన్యం కొత్తపట్నం మండల తహసీల్దార్‌ను సంప్రదించి సంబంధిత లెటర్‌ను చూపించారు. ఆ లెటర్‌పై సంతకం తనది కాదని యాజమాన్యానికి చెప్పడంతో కొత్తపట్నం పోలీస్ స్టేషన్‌లో తహసీల్దార్ ఫిర్యాదు చేయడానికి ఎస్ఐ సుధాకర్ కు ఫోన్ ద్వారా సమాచారం అందించారు. వాస్తవాలు తెలుసుకోవలసిందిగా ఎస్సై సుధాకర్ ను ఆదేశించినట్లు సమాచారం. తహసీల్దార్ ఈ విషయంపై రెండు రోజులు పాటు తన కార్యాలయంలో విచారణ

మిగతా 6లో

# ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించాలి

### అవసరమైన వైద్య సిబ్బంది నియామకానికి చర్యలు చేపట్టాలి

### జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా వైద్యాధికారులకు ఆదేశం



ఒంగోలు, మేజర్‌న్యూస్: అవసరమైన వైద్యులను, సిబ్బందిని నియమించుకొని మెరుగైన వైద్యసేవలు అందించేలా దృష్టి సారించాలని ఒంగోలు జిజిహెచ్ అధికారులను కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా ఆదేశించారు. గురువారం సంబంధిత అధికారులతో ఆమె ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ప్రధానంగా పిడియాట్రిక్స్, గైనకాలజీ విభాగం ద్వారా అందుతున్న సేవలు, అందుబాటులో ఉన్న సిబ్బంది, ఖాళీలు, తదితర అంశాలపై కలెక్టర్ చర్చించారు. ఖాళీగా ఉన్న పోస్టులలోకి డిప్యూటేషన్ ప్రాతిపదికన వైద్యులను తీసుకోవాలని, ఈ దిశగా ఆసక్తి గల వారి నుంచి విల్లింగ్ లెటర్స్ తీసుకోవాలని చెప్పారు. వాటి ఆధారంగా జిల్లాలోని పరిస్థితిని తెలియజేసేలా రాష్ట్ర ప్రభుత్వానికి లేఖ రాయాలని కలెక్టర్ ఆదేశించారు. పోస్టులను భర్తీ చేయాల్సిన అవసరాన్ని కూడా ప్రభుత్వం దృష్టికి


మిగతా 6లో

# నల్లబర్లీ పొగాకు కొనుగోలుకు అనుమతివ్వాలి

### ప్రభుత్వాన్ని కోరిన జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా

ఒంగోలు, మేజర్‌న్యూస్: జిల్లాలో మరో 500 మెట్రిక్ టన్నుల నల్లబర్లీ పొగాకు కొనుగోలు చేసేలా అనుమతించాలని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్ గురువారం అన్ని జిల్లాల కలెక్టర్లతో వివిధ అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. కలెక్టరుతో పాటు జాయింట్ కలెక్టర్ ఆర్. గోపాలకృష్ణ, వివిధ శాఖల జిల్లా అధికారులు ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం అనుమతించిన 1000 మెట్రిక్ టన్నుల నల్లబర్లి పొగాకును మార్క్ఫెడ్ ద్వారా జిల్లాలో కొనుగోలు చేశామన్నారు. దీనికి సంబంధించి రూ.7.70 కోట్లను రైతులకు చెల్లించామన్నారు. మరో 500 మెట్రిక్ టన్నులు కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం అనుమతించాలని ఆమె కోరారు. ఇందుకు సంబంధించి ప్రభుత్వానికి ఇప్పటికే ప్రతిపాదనలు పంపామన్నారు. జిల్లాలో యూరియాకు సంబంధించి ఎలాంటి సమస్యా లేదని కలెక్టర్ తెలిపారు. రైతు సేవా కేంద్రాలు,

మిగతా 6లో



# ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మెరుగైన వైద్యం



పుల్లలచెరువు, మేజర్‌న్యూస్: పుల్లలచెరువు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గత నెలలో మొత్తం 2,440 మంది రోగులు వైద్య సేవలు పొందారని వైద్యాధికారి డాక్టర్ యన్.శ్రీనాథ్ తెలిపారు. వీరిలో ఎక్కువ మంది జ్వరాలు, దగ్గు, తల నొప్పి, మోకాళ్ళ నొప్పి, షుగర్ వ్యాధి,చర్మవ్యాధులతో బాధపడుతూ ఆసుపత్రికి వచ్చినట్లు ఆయన పేర్కొన్నారు.ఆరోగ్య కేంద్రంలో గత నెలలో 5 అత్యవసర కేసులు చికిత్స పొందగా, అందులో 5 విజయవంతమయ్యాయి. 'మందుల సరఫరా సక్రమంగానే ఉందనీ కానీ కొన్ని ప్రత్యేక మందుల కోసం జిల్లా ఆసుపత్రిని ఆశ్రయించాల్సి వచ్చింది' అని డాక్టర్ శ్రీనాథ్ తెలిపారు. ఈ ఆరోగ్య కేంద్రంలోని రక్త పరీక్ష విభాగంలో జ్వరం బారిన పడి వస్తున్న వారికి ఇక్కడ టైఫైడ్, మలేరియా వంటి పరీక్షలు అందుబాటులో లేవని ఇక్కడకూడా అన్ని రక్త పరీక్షలు చేయడానికి కిట్లు అందుబాటులో ఉంచి రక్త పరీక్షలు చేసే విధముగా చూడాలని ఉన్నత అధికారులను ఆయన కోరారు. హాస్పటల్ సిబ్బంది విషయానికి వస్తే, ఇక్కడ ఉన్న సిబ్బందితో సరైన సహకారం లేకపోవడంతో వైద్య సేవలు అందించడంలో కొంత ఇబ్బంది ఉంటుందని తెలిపారు.కొంత మంది సిబ్బంది సహకారంతో సేవలు నిరాటంకంగా కొనసాగుతున్నాయని తెలిపారు. గ్రామంలో ప్రత్యేక కార్యక్రమాల కింద డెంగ్యూ అవగాహన శిబిరం, కుటుంబ నియంత్రణ శిబిరం నిర్వహించామని, గ్రామాల్లో స్వచ్ఛత కార్యక్రమాలకు వైద్యసిబ్బంది సహకరించారని ఆయన చెప్పారు. 'మరిన్ని రోగుల కోసం ఇక్కడ ల్యాబ్ సదుపాయాలను విస్తరించాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. అలాగే, ఒక అదనపు వైద్యుడు నియమిస్తే రోగుల సేవలు మరింత మెరుగ్గా ఉంటాయి' అని డాక్టర్ శ్రీనాథ్ అభిప్రాయపడ్డారు.



## చెన్నకేశవస్వామి దేవస్థానం నూతన అధ్యక్షులుగా కందుల

చెరుకుపల్లి, మేజర్ న్యూస్: గ్రామంలోని శ్రీ చెన్నకేశవస్వామి దేవస్థానం చైర్మన్ గా కందుల వెంకటేశ్వరరావు, డైరెక్టర్స్ గా ఇంటూరి రాధిక, గొడవర్తి పద్మజ, వై వెంకటరమణ, ఓరుగంటూ లక్ష్మీ సుమతి, గరికపాటి నాంచారమ్మ, నాగుల వెంకటనారాయణ, బెల్లంకొండ సాంబశివరావు, బలుసులపాలెం ఆదినారాయణ, వేదాంతం రామాచార్యులు గురువారం దేవస్థాన ప్రాంగణంలో అధికారుల సమక్షంలో ప్రమాణస్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రివర్యులు అనగాని సత్యప్రసాద్ సోదరులు అనగాని శివప్రసాద్ పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో రేపల్లె నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త మత్తి భాస్కర్, నీటి సంఘాల డిస్ట్రిబ్యూషన్ కమిటీ అధ్యక్షులు ఎం ఆర్ కే మూర్తి, రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు దివి రాంబాబు, రేపల్లె పొలిటికల్ మేనేజర్ పూషడుపు కుమార్ స్వామి, మండల పార్టీ కార్యదర్శి దివి శ్రీనివాసరావు, టౌన్ టిడిపి అధ్యక్షుడు సొంటి సుబ్బయ్య, విస్సం శెట్టి శ్రీనివాసరావు, మల్లాది రామకృష్ణ, మత్తి శ్రీను, బొలగాని సుబ్బారావు, సొంటి కోటయ్య, వాకా శివరామకృష్ణ, విన్నకోటి రామారావు, ఓరుగంటూ శివ నాగేంద్రం, పెనుమర్తి రత్తయ్య పాల్గొన్నారు.



## శివాలయం నూతన పాలకమండలి ప్రమాణ స్వీకారం

చెరుకుపల్లి, మేజర్‌న్యూస్: జనసేన పార్టీ నాయకులు అన్నపరెడ్డి సాంబశివరావు గురువారం స్థానిక గ్రామంలోని నూతన అధ్యక్షులు గా ప్రమాణ స్వీకారం చేశారు. దేవస్థానం కమిటీ సభ్యులుగా యేమినేను మల్లేశ్వరి, వై అమల, వేముల జయశ్రీ, విస్స శివ ఆంజనేయులు, లక్కిం శెట్టి వెంకట నారాయణ, కుంభ శివయ్య, కుమ్మారి వెంకటేశ్వర్లు, రావూరి రాఘవేంద్ర శర్మ లు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు అనగాని శివప్రసాద్, రేపల్లె జనసేన పార్టీ సమన్వయకర్త మత్తి భాస్కరరావు, నీటి సంఘాల డిస్ట్రిబ్యూషన్ కమిటీ అధ్యక్షులు ఎం ఆర్ కె మూర్తి, రేపల్లె పొలిటికల్ మేనేజర్ పూషడుపు షడపు కుమార్ స్వామి, రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు దివి రాంబాబు, చెరుకుపల్లి మండల జనసేన పార్టీ ఉపాధ్యక్షులు ఎం పృథ్వి, వై రవి కిరణ్, జజ్జరా కాంతయ్య, పవన్ కళ్యాణ్ జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## విశ్వకర్మ కళారత్న పురస్కారానికి ఎంపికైన ఏలూరి వీర బ్రహ్మాచారి



అద్దంకి మేజర్‌న్యూస్: అద్దంకి పట్టణానికి చెందిన ఏలూరి వీర బ్రహ్మాచారి విశ్వకర్మ కళా రత్న పురస్కారానికి ఎంపికైనట్లు కార్యనిర్వహణ కమిటీ గౌరవ అధ్యక్షులు డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారి, చైర్మన్ పోలోజు రాజ్ కుమార్ చార్యులు ఒక ప్రకటనలో తెలియజేశారు. విశ్వకర్మ విజ్ఞాన ఆధునిక ధార్మిక కళాపరిషత్ జాతీయ సాహితీ సాంస్కృతిక సామాజిక సేవా సంస్థ మరియు తెలుగు ఇండియన్ కల్చరల్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో విశ్వకర్మ యజ్ఞ మహోత్సవాన్ని పురస్కరించుకొని ఈనెల 14న పుష్కారాన్ని అందజేయనున్నట్లు తెలిపారు. ఈ పురస్కారాన్ని తెలంగాణ సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలో 14వ తేదీ ఆదివారం ఉదయం 10 గంటలకు శ్రీరాజ్యలక్ష్మి కన్వెన్షన్ హాల్ లో ముఖ్య అతిథుల చేతుల మీదుగా పురస్కారాన్ని ప్రధానం చేయనున్నట్లు తెలిపారు.



## 'నాగినేని రామకృష్ణ'కు తెదేపా నేతల అభినందనలు

అద్దంకి, మేజర్‌న్యూస్: ఆంధ్ర ప్రదేశ్ వ్యవసాయ కమిషన్ డైరెక్టర్ గా నాగినేని రామకృష్ణ ను ప్రభుత్వం నియమించిన సందర్భంగా పలువురు తెదేపా నేతలు ఆయనకు శాలువాతో ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. తెలుగుదేశం పార్టీలో జిల్లా ఉపాధ్యక్షులుగాను నియోజకవర్గ సమన్వయకర్తగా, మండల తెదేపా అధ్యక్షులుగా, అద్దంకి ఏఎంసి చైర్మన్ గా పనిచేసిన రామకృష్ణ ను కూటమి ప్రభుత్వం గుర్తించి వ్యవసాయ కమిషన్ డైరెక్టర్ గా నియమించటం అభినందనీయమన్నారు.

## బాలికల పట్ల లింగ వివక్షత తగదు: సిపిడిఓ



చుండూరు(భట్టిప్రోలు)మేజర్ న్యూస్: సమాజంలో బాలికల పట్ల లింగ వివక్షత చూపరాదని అమృతలూరు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారిణి ఎ.లక్ష్మీదేవి అన్నారు. గురువారం యడ్లపల్లి గ్రామంలో సూపర్వైజర్ శకుంతల ఆధ్వర్యంలో మిషన్ శక్తి,భేటి భచావో-భేటి పడావో కార్యక్రమంలో భాగంగా జెండర్ సెన్స్ టైజేషన్ కార్యక్రమానికి సిడిపిఓ లక్ష్మీదేవి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సమావేశంలో లక్ష్మీదేవి మాట్లాడుతూ బాలురు, బాలికలను సమానంగా చూడాలన్నారు. మహిళలు - బాలికలపై ఉన్న లింగ వివక్షత, పక్షపాత భావాలను తొలగించుకోవాలన్నారు. సమాజంలో బాల్యవివాహాలను నిర్మూలించే దిశగా అంగన్వాడీ కార్యకర్తలు కృషి చేయాలన్నారు. చిన్నతనంలోనే గర్భం వస్తే బాలికలు అనారోగ్యానికి గురవుతారన్నారు.అంగన్వాడీ కేంద్రాల ద్వారా ప్రభుత్వ అందజేసే ఐరన్ మాత్రలను బాలికలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.మహిళా శిశు సంక్షేమ శాఖ ఆదేశాల మేరకు సెప్టెంబర్ 2 నుండి 12వ తేదీ వరకు ప్రతి అంగన్వాడీ కేంద్రంలోనూ సంకల్ప పేరుతో మహిళలకు 10 రోజులపాటు శక్తి యాప్,భేటీ బచావో-భేటి పడావో కార్యక్రమాలపై అవగాహన సదస్సులు నిర్వ హించనున్నామన్నారు. మహిళలు, బాలికలు ఈ అవగాహన సదస్సులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్ర మంలో సూపర్వైజర్ జి.శకుంతల, వైద్యాధికారి శ్రీనిధి,అంగన్వాడి కార్యకర్తలు భ్రమరాంభ, చెంచులక్ష్మి,శాంతకు మారి,శివ పార్వతి,మహిళలు,బాలికలు పాల్గొన్నారు.

## సర్వేపల్లి అవార్డుకు ఎంపికైన మురళీమోహన్



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జాతీయ అవార్డ్-2025 కు మండలంలోని వెల్లటూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుడు డాక్టర్ గుర్రం మురళీ మోహన్ ఎంపికయ్యారని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కర్ర అరుణకుమారి గురువారం తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని హైదరాబాదులో ఈ నెల 7 వ తేదీన అందుకోనున్నారన్నా రు."విద్యా రంగంలో మురళీమోహన్ చేసిన విశిష్ట సేవలకు గాను, ప్రతిష్టాత్మక పురస్కారం అందుకున్నారని తెలిపారు. విద్యార్థుల సమగ్రాభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్నారని, బోధనలో సృజనాత్మక పద్ధతులను అమలు చేయడం,విద్యార్థుల్లో సాంఘిక విలువలు,జాతీయ స్ఫూర్తి,నైతిక విలువలను పెంపొం దించటం చేస్తున్నారని తెలిపారు. ప్రతిభావంతులను తీర్చి దిద్దడం వంటి కృషి వల్లే ఈగౌరవాన్ని పొందగలిగారని ఆమె అన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు నక్కా వెంకటేశ్వర్లు,కె శివరామకృష్ణ,ఎస్టేట్ బాబు,కుటుంబరావు, శైలజ,బేబీ,ఆషాలత తదితరులు గుర్రం మురళీమోహన్ ను అభినందించారు.

## క్రీడలలో రాణిస్తున్న అభినవ బుద్ధ



టంగుటూరు, మేజర్‌న్యూస్: స్థానిక శ్రీ చైతన్య హై స్కూల్ నందు 9వ తరగతి చదువుతున్న విద్యార్థి తుల్లిబిల్లి అభినవ బుద్ధ క్రీడలలో ఓరస విజయాలలో రాణిస్తూ గుర్తింపు పొందారు. ఈ సందర్భంగా శ్రీ చైతన్య హైస్కూల్ కరస్పాండెంట్ వి.వి.రమణ, ప్రధానోపాధ్యాయురాలు వెంకాయమ్మ మాట్లాడుతూ అభినవ బుద్ధ బీహార్‌లోని బౌద్ధ గయలో 44వ, నేషనల్ సబ్ జూనియర్ షూటింగ్ బాల్ ఛాంపియన్షిప్ 2025 నందు పార్టిసిపేట్ సర్టిఫికెట్, నల్గొండ జిల్లాలో, నంద్యాల నందు జరిగిన నాలుగవ సౌత్ జోన్ షూటింగ్ బాల్ ఛాంపియన్ షిప్ నందు విన్నర్‌గా నిలిచారని తెలిపారు. ఫెన్సింగ్ గేమ్‌లోని సాబీరు విభాగము నందు మూడో స్థానంలో నిలిచినట్లు తెలిపారు. రాష్ట్ర, జాతీయస్థాయిలో ఇంత అద్భుత ప్రతిభ కనబరిచిన అభినవ్ బుద్ధ భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని తెలిపారు. శ్రీ చైతన్య స్కూల్ డైరెక్టర్ వివిరాయలసీమ మాట్లాడుతూ అభినవ బుద్ధ ను తీర్చిదిద్దిన అభినవ బుద్ధ తండ్రి పిఈటి అశోక్ బాబును అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



## పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవం

వేమూరు(భట్టిప్రోలు)మేజర్‌న్యూస్:వేమూరు మండలం జంపని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు ఉపాధ్యాయ దినోత్సవం గురువారం ఘనముగా నిర్వహిం చారు.ఈ సందర్భంగా డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనముగా నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమానికి ప్రధానోపాధ్యాయులు కె.బదరి నారాయణ అధ్యక్షత వహించారు.ఉపాధ్యాయుల ను విద్యార్థులు ఘనంగా సత్కరించారు. విద్యార్థులు ఉపాధ్యాయుల వలె మాట్లాడుతూ డాక్టర్ సర్వేపల్లి జీవిత విశేషాలను వివరించారు.అనంతరం ఉపాధ్యాయ దినోత్సవ ప్రత్యేకత గురించి ఉపాధ్యాయులు వివరించారు.పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ విజయబాబు పాఠశాలలో ఉత్తమ ఉపాధ్యాయురాలు కె.మేరీద్దేరిసమ్మను సత్కరించారు. కార్యక్ర మంలో మధుమయి, శాంతిశ్రీ, సత్యవతి, పార్ధసారధి, ప్రకాష్,రాంబాబు, మెస్సిరాని, సహాని, దుర్గాదేవి,అనిత, సత్యనారాయణ,వెంకటేశ్వరమ్మ,నాయక్,స్వాతి పాల్గొన్నారు.



## జడ్పీ పాఠశాలలో గురుపూజోత్సవ వేడుకలు

అద్దంకి, మేజర్‌న్యూస్: మండలంలోని బొమ్మనంపాడు జెడ్పీ పాఠశాల నందు సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా గురుపూజోత్సవం ఘనంగా నిర్వహించారు. పదవతరగతి విద్యార్థి గోరంట్ల పవన్ కళ్యాణ్ సభాహ్వానం పలుకగా, ప్రధానోపాధ్యాయులు సి.హెచ్.వి.శ్రీనివాసమూర్తి సభాధ్యక్షత వహించారు. విద్యార్థులే ముందుకు వచ్చి ఈ గురుపూజోత్సవం నిర్వహించడం చాలా మంచి సాంప్రదాయమని, ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థులే నిర్వహించడం వల్ల మంచి క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు, చదువు అబ్బుతాయని తెలిపారు. సర్వేపల్లి రాధాకృష్ణన్ దేశానికి అందించిన సేవలను కొనియాడారు. చివరగా విద్యార్థినీ విద్యార్థులు, మరియు పాఠశాల ఉపాధ్యాయులు కలిసి ప్రధానోపాధ్యాయులు సి.హెచ్.వి. శ్రీనివాసమూర్తిని, మరియు తెలుగు ఉపాధ్యాయులు జ్యోతి శ్రీమన్నారాయణ మూర్తిని, హిందీ ఉపాధ్యాయులు పొత్తూరి వెంకట్రావు లను శాలువా, మెమెంటో, పూలమాలలతో సన్మానించారు. విద్యార్థినీ విద్యార్థులు అందరికీ చాక్లెట్ లు, బిస్కెట్లు అందించారు. ఈ కార్యక్రమంలో ఉపాద్యాయులు షేక్ హజ్రత్ అలీ, దామా నాగేశ్వరరావు, కే.ఎన్.జె.శ్రీనివాస్, చాగంటి సుబ్బారావు, మేదరమెట్ల శ్రీనివాసరావు తదితరులు పాల్గొని ప్రసంగించారు.





# రేషన్ బియ్యం పక్కదారి

**అక్రమంగా తరలివెళ్తున్న రేషన్ బియ్యం లారీని అడ్డుకున్న ప్రజాసంఘాలు**

**194 బస్తాలు మధ్యాహ్న భోజనం పథకం, 78 బస్తాలు పేదల రేషన్ బియ్యంగా గుర్తింపు**

కనిగిరి, మేజర్‌న్యూస్: రాత్రివేళలో అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని ప్రజా సంఘాల నాయకులు అడ్డుకొని రెవెన్యూ శాఖ అధికారులకు అప్పజెప్పిన సంఘటన బుధవారం రాత్రి కనిగిరి డివిజన్ కేంద్రంలో జరిగింది. పట్టణంలోని 15 రేషన్‌షాపు నుండి బుధవారం రాత్రి 11.30 గంటల సమయంలో రేషన్ బియ్యాన్ని ఆల్విన్ వాహనంలో లోడు చేసుకొని తరలిస్తున్న క్రమంలో విషయం తెలుసుకున్న సీపీఎం, డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ, సిఐటియు నాయకులు వాహనాన్ని అడ్డుకొని నిలుపుదల చేశారు. వెంటనే రెవెన్యూ అధికారులకు సమాచారం ఇచ్చారు. ఎన్ఫోర్స్మెంట్ డిటి భూపతి, ఫుడ్ ఇన్స్పెక్టర్ వాడా మనోహర్ రెడ్డి, పట్టణ ఆర్ఐ సుధాకర్ సంఘటనా స్థలాన్ని సందర్శించి వాహనంలోని బియ్యాన్ని పరిశీలించారు. అందులో పాఠశాలల్లోని విద్యార్థులకు సరఫరా చేసే మధ్యాహ్న భోజనం పథకం బియ్యం 194 బస్తాలు, పేదలకు పంపిణీ చేసే రేషన్ బియ్యం 78బస్తాలు ఉన్నట్లు గుర్తించారు. వాహనాన్ని అందులోని బియ్యాన్ని ఎఫ్‌సిఐ గోడౌన్‌కు తరలించారు. ఈ కార్యక్రమంలో విఆర్వోలు ప్రసాద్ రెడ్డి, ప్రసాద్ ఉన్నారు.

**రేషన్ మాఫియాపై కఠిన చర్యలు తీసుకోవాలి: ప్రజా సంఘాలు**

పేదలకు, విద్యార్థులకు చెందాల్సిన బియ్యాన్ని అక్రమంగా తరలించే వారిపై అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజా సంఘాల నాయకులు పిసి కేశవరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ నెలలో రేషన్ పంపిణీ ప్రారంభమై వారం రోజులు కాకముందే అక్రమంగా మిల్లులకు తరలించాలని చూడడం దారుణమన్నారు. అందులో పాఠశాలలకు కేటాయించిన బియ్యం అధికంగా ఉండటం సిగ్గుచేటన్నారు. అక్రమ రేషన్ మాఫియాపై అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు .రేషన్ బియ్యం పట్టించిన వారిలో ఎస్ ఎఫ్ ఐ నాయకులు పొందు రంగారావు, చంటి, నవీన్, డివైఎఫ్ఐ నాయకులు నరేంద్ర, శ్రీను, నరేష్, నారాయణ, ధర్మయ్య, సిఐటియు నాయకులు టోపి వలి, శ్రీను, చెన్నకేశవులు, ప్రభుదాసు, పిచ్చయ్య తదితరులు ఉన్నారు.

## సోలార్ ప్లాంట్ భూసేకరణపై గ్రామసభ



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని కోవిలంపాడు పంచాయతీ పరిధిలో విద్యుత్ ఉపకేంద్రం పరిధిలో ప్రభుత్వం నిర్మించనున్న సోలార్ ప్లాంట్ నిర్మాణానికి సంబంధించి గురువారం గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా కోవిలంపాడు రెవెన్యూ పరిధిలో సర్వేనెంబర్ 318 పరిసరాలలో సుమారు 4.18సెంట్లు ప్రభుత్వ పశువుల బీడు భూమిని గుర్తించి సోలార్ ప్లాంట్ నిర్మాణానికి కేటాయించేందుకు గ్రామసభ నిర్వహించి ప్రజాప్రతినిధులు గ్రామస్థులు అభిప్రాయం తెలుసుకుని ప్రభుత్వం నిర్మించనున్న సోలార్ ప్లాంట్ నిర్మాణానికి పశువులబీడు భూమిని ఇవ్వడానికి గ్రామస్థులు ఆమోదం తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి లావణ్యకుమార్, విఆర్వో తిరపతయ్య, నాయకులు షేక్ బుజ్జి(సర్పంచ్), ఆర్.కె.వలి, అమడసాని చినకేశవరెడ్డి, జిల్లెళ్ళ లక్ష్మీనారాయణ, షేక్ రజ్జాక్, పి.నారాయణరావు, సచివాలయ సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.

## నైపుణ్యంతోనే ఉపాధికి బాటలు



చీరాల, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని చీరాల వై.వి.ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో గత నెల రోజులుగా ఏపీ ఎస్ఎస్‌డిసి, ఉన్నతి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన యునెక్స్ట్ శిక్షణ కార్యక్రమం గురువారంతో ముగిసింది. ఈ శిక్షణలో ఆంగ్లభాషపై పట్టు, జీవన నైపుణ్యాలు, నైతిక విలువలు, ఇంటర్వ్యూలు, డిబేట్, పబ్లిక్ స్పీకింగ్, పర్సనాలిటీ డెవలప్మెంట్, జనరల్ సైకాలజీ గురించి ట్రైనర్ కె .రామకృష్ణారెడ్డి వివరించారు. అనంతరం విచ్చేసిన కళాశాల ప్రిన్సిపాల్ ఎన్.మురళి మాట్లాడుతూ ఈ కాంపిటేటివ్ ప్రపంచంలో కమ్యూనికేషన్ స్కిల్స్ చాలా అవసరం స్కిల్స్ నేర్చుకొని విద్యార్థులు ఉన్నత స్థాయిని చేరుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులు ఎంతో విలువైన సమాచారం నేర్చుకున్నామని వారి మాటలలో తెలియజేశారు. కమ్యూనికేషన్ స్కిల్స్, లైఫ్ స్కిల్స్, అండ్ వాల్యూస్, ఎంప్లాయిబిలిటీ స్కిల్స్ ప్రతి విద్యార్థికి ఎంతో అవసరమని పి.ప్రణయ్ జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ రత్నపాప, నాన్ టెక్నికల్ ఆఫీసర్ జి.నాగ వెంకట సాయి ప్రసాద్, యం.హారిక స్కిల్ హబ్ కోఆర్డినేటర్, కాలేజీ సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులకు వైద్యపరీక్షలు



బాపట్ల రూరల్, మేజర్‌న్యూస్: మండలంలోని ముత్తాయపాలెం గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో వైద్యశాఖ సహకారంతో పాఠశాల విద్యార్థులకు గురువారం విద్యార్థులకు పలు రకాల వైద్య పరీక్షలు నిర్వహించి.. అవసరమైన వారికి ఉచితంగా మందులు అందజేశారు.సందర్భంగా ఆరోగ్య విషయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వైద్యులు విద్యార్థులకు వివరించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు గురజాల శ్రీనివాస్ రావు, హెల్త్‌సూపర్వైజర్ ఎం.అన్నపూర్ణ ఏ.ఎన్.ఎం.లు ఎం.విజయలక్ష్మి ఎం.ఇందుమతి, బి.సోరమ్మ, ఎన్.సుజాత, కే.సునంద, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## గీతాంజలి విద్యార్థులకు మండలంలో ప్రథమ స్థానం



పొదిలి, మేజర్ న్యూస్: హబబుల్లా ఫౌండేషన్ వారు నిర్వహించిన గురువు అత్యున్నత పూజ్యనీయులు అనే వక్తృత్వం పోటీలో సీనియర్ విభాగంలో గీతాంజలి పాఠశాలకు చెందిన 9 వ తరగతి విద్యార్థిని కొత్తపులి జయశ్రీ , 8 వ తరగతి విద్యార్థి బోగిరం నాగ చైతన్య మొదటి స్థానం సాధించి పాఠశాల కీర్తిని పెంచారు కార్యక్రమంలో ముఖ్య అతిథిగాపాల్గొన్న సీఐ టి.వెంకటేశ్వర్లు విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. మొదటి బహుమతి అందుకున్న విద్యార్థులను పాఠశాల చైర్మన్ కె. భాగ్యలక్ష్మి, డైరెక్టర్స్ ఆర్ .దుర్గాప్రసాద్ ,కె ప్రజ్వల ,ప్రిన్సిపాల్ ప్రశాంతి అభినందించారు. తెలుగు మీద ఇంత పట్టు సాధించినందుకు పాఠశాల తెలుగు ఉపాధ్యాయులు రమణారెడ్డి అభినందించారు.

# మెగా డీఎస్సీలో మాజీ సైనిక కోటాలో అర్హత కలిగిన వారిని నియమించాలి




బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: మెగా డీఎస్సీ 2025 లో మాజీ సైనికులకు కేటాయించిన ఖాళీలను అర్హులైన మాజీ సైనికులతో నింపాలని రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు అన్నారు. గురువారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మెగా డీఎస్సీ 2025లో మాజీ సైనికులకు కేటాయించిన ఖాళీలను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ నిబంధనలతో సరిపడా అర్హత కలిగిన మాజీ సైనికులతో పూర్తి చేయాలని కోరారు. దీని ద్వారా విద్యావంతులైన, అర్హత కలిగిన మాజీ సైనికులకు న్యాయం జరుగుతుందని చెప్పారు. ఇదే విషయమై మంగళగిరి లోని విద్యాశాఖ కమిషనర్ కార్యాలయంలో వినతి పత్రాన్ని కూడా అందించినట్లు ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో బాపట్ల అసోసియేషన్ అధ్యక్షులు పుట్టా ఆదిశేషా రెడ్డి, జనరల్ సెక్రటరీ షేక్ మొహినుద్దీన్, రాష్ట్ర కమిటీ గౌరవ సలహాదారులు సుంకర శేషగిరిరావు, సీనియర్ మాజీ సైనికులు తాడివాక రుక్మధరరావు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కందుల కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేసిన శివాలయం పాలకమండలి సభ్యులు



పొదిలి, మేజర్‌న్యూస్: నిర్మ మహేశ్వర స్వామి దేవస్థాన చైర్మన్గా బాధ్యతలు చేపట్టిన ఒగ్గు వెంకటరామయ్య, పాలక మండలి సభ్యులు మార్కాపురం లోని ఆయన నివాసంలో శాసన సభ్యులు కందుల నారాయణ రెడ్డి, ఆయన సతీమణి కందుల వసంత లక్ష్మిని మర్యాదపూర్వకంగా కలిసి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే వారి కుమారుడు కందుల విఘ్నేశ్వరుడికి హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం కందుల నారాయణరెడ్డి, ఆయన సతీమణి కందుల వసంత లక్ష్మిలకు శాలువాలు కప్పి మెమెంటో లు అందించి ఘనంగా సత్కరించారు. ఎమ్మెల్యే కందుల కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేసిన వారిలో శివాలయం పాలక మండలి సభ్యులు దుర్భాకుల లక్ష్మీనరసింహం, సానికొమ్ము హరనాథరెడ్డి, కుంచాల గీతాంజలి, వేల్పుల గీతాంజలి, దివ్వెల హరిత, కే ఎల్ నారాయణ, ఎస్ హైమావతి ఎన్ పార్వతి గోల్డ్ షాప్ చంద్ర తదితరులు ఉన్నారు.

# రైతులు పొగాకును సాగు చేయవద్దు

సంతమాగులూరు మేజర్‌న్యూస్: మండలం లోని రైతు సోదరులు పొగాకు పంట సాగు చేపట్ట వద్దని పై అధికారుల నుండి పొగాకు సాగు వద్దని ప్రభుత్వం తెలియజేసినందున రైతు సోదరులు అపరాలు కంది మిర్చి వరి వంటి పంటలను సాగు చేసుకోవాలని ప్రతి పంటను ఈ క్రాప్ చేయించుకోవాలని మండల వ్యవసాయాధికారి సైదా కోరారు.

## కరాటే బెల్ట్ టెస్ట్ పోటీల్లో పర్పుల్ బెల్ట్ సాధించిన షాజియా



పొదిలి, మేజర్ న్యూస్ : కరాటే మాస్టర్ కటారి చిన్న రాజు ఆధ్వర్యంలో గురువారం జరిగిన కరాటే బెల్ట్ టెస్ట్ పోటీలలో ప్రభుత్వ బాలికల పాఠశాల విద్యార్థిని షేక్ షాజియా పర్పుల్ బెల్ట్ సాధించినది. ఈ సందర్భంగా ప్రభుత్వ బాలికల పాఠశాలలో జరిగిన అభినందన సభలో గజిటెడ్ ప్రధానోపాధ్యాయులు రోజా రాణి, ఉపాధ్యాయునీ ఉపాధ్యాయులు షాజియా ను అభినందించారు. అనంతరం రోజా రాణి మాట్లాడుతూ కరాటే ఆత్మ రక్షణకు శరీర ధృఢత్వానికి మానసిక ఉల్లాసానికి ఉపయోగపడుతుందని బాలికలందరూ తప్పక కరాటే నేర్చుకోవాలన్నారు.కార్యక్రమంలో కరాటేమాస్టర్ చిన్న రాజు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు ,విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. తొలుత ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు రోజా రాణిని కరాటే మాస్టర్ చిన్నరాజు ఘనంగా సన్మానించారు.

# ఆర్యవైశ్య సంఘం ప్రమాణ స్వీకారోత్సవానికి మాజీ మంత్రి శిద్దాకు ఆహ్వానం





దర్శి, మేజర్‌న్యూస్: దర్శిలో ఈనెల 14వన ప్రకాశం జిల్లా ఆర్యవైశ్య సంఘం నూతన అధ్యక్షునిగా దర్శికి చెందిన బొగ్గవరపు సుబ్బారావు ఆదివారం 10 గంటలకు దర్శి పట్టణంలో శ్రీ శ్రీనివాస పద్మావతి కళ్యాణ మండపం నందు ప్రమాణస్వీకారం చేయుచున్న సందర్భంగా మాజీ మంత్రి శిద్దా రాఘవరావుని ప్రకాశం జిల్లా ఆర్యవైశ్య సంఘం మహిళా అధ్యక్షురాలు శిద్దా లక్ష్మి పద్మావతిని ముఖ్యఅతిధులుగా ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి హాజరవ్వాలని కోరుతూ ఆహ్వాన పత్రికను గురువారం అందచేశారు. అనంతరం శిద్దా దంపతులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ ఆర్గనైజింగ్ సెక్రటరీ పల్లపోతు వెంకటేశ్వర్లు, మాజీ ప్రధాన కార్యదర్శి జలదంకి వెంకట కృష్ణారావు, నూతన ప్రకాశం జిల్లా అధ్యక్షులుగా ప్రమాణ స్వీకారోత్సవం చేయబోతున్న బొగ్గవరపు సుబ్బారావు, ప్రకాశం జిల్లా ఆర్యవైశ్య సంఘం ఆర్గనైజింగ్ సెక్రటరీ మువ్వల శ్రీనివాసులు, ఉపాధ్యక్షులు సింగంశెట్టి మల్లి, మల్లికార్జున తదితర ఆర్యవైశ్యులు పాల్గొన్నారు.



## హెచ్ఎంను సత్కరించిన ఎమ్మెల్యే ఉగ్ర

కనిగిరి, మేజర్‌న్యూస్: స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న జి.సంజీవ్ జిల్లా ఉత్తమ ప్రధానోపాధ్యాయునిగా ప్రభుత్వం ఎంపిక చేసింది. పాఠశాలలో కల్చరల్, స్పోర్ట్స్ యాక్టీవిటీస్‌తోపాటు పాఠశాలను ఉన్నతంగా తీర్చిదిద్దారు. ఈ సంధర్భంగా కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఉత్తమ ప్రధానోపాధ్యాయునిగా ఎంపికైన సంజీవ్ ను శాలువాతో సత్కరించి అభినందించారు. సంజీవ్‌ను ఉపాధ్యాయులు ఆదర్శంగా తీసుకొని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యాభివృద్ధికి తోడ్పాటు నందించి విద్యార్థులను దేశానికి ఉపయోగపడేలా ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలని కోరారు.

## జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు శ్రీను మాస్టర్ ఎంపిక



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: మండలంలోని చిన్న దోర్నాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల , చిన్న దోర్నాల హిందీ ఉపాధ్యాయులు మండ్ల శ్రీనివాసులు సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇచ్చే జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఎంపిక పట్ల పాఠశాల సహచర సిబ్బంది, చిన్నదోర్నాల, నల్లగుంట్ల, వీరభద్రాపురం గ్రామస్తులు, విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు. ఇలాంటి అవార్డులు ఎన్నో అందుకోవాలని అభినందనలు తెలిపారు.



## యువత గణేష్ ఉత్సవాలు నిర్వహించడం అభినందనీయం

బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల మున్సిపాలిటీలోని అక్బర్ పేటలో విజయ్ గణపతి యూత్ కమిటీ వాళ్లు నిర్వహిస్తున్న గణేష్ ఉత్సవాల్లో అఖండ ఫౌండేషన్ అధ్యక్షులు, బాపట్ల నియోజకవర్గ జనసేన నాయకులు విన్నకోట సురేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వామికి ప్రత్యేక ప్రత్యేక పూజలు చేసి, అన్నసంతర్పణ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ ఈ విధంగా అందరూ కలిసికట్టుగా ఏకమై గణేష్ మండపాలు ఏర్పాటు చేసి పూజలు చేయడం శుభ సూచికమని, ఈ రోజుల్లో యువత అనేక చెడు వ్యసనాలకు బానిసలై జీవితాల్ని నాశనం చేసుకుంటు న్నారని, అలా కాకుండా ఈ విధంగా భక్తి మార్గంలో నడుస్తూ కలిసికట్టుగా సమాజంలో దైవభక్తిని పెంపొం దిస్తూ, అన్న సమారాధన కార్యక్రమాలు చేయడం ఆనంద దాయకమని అన్నారు. ఈ కార్యక్రమంలో పసుపులేటి మహేష్, కంచర్లపల్లి నరేంద్ర, గుంజి గోపి, ఉప్పు దుర్గా ప్రసాద్, దుల్లిపూడి నరేష్,నక్కల వంశీ, బత్తుల వెంకటేష్, బత్తుల శ్రీకాంత్, తిమ్మన దుర్గా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# యూరియా కొరత లేకుండా చర్యలు: కలెక్టర్



సూర్య ప్రతినిధి బాపట్ల, మేజర్‌న్యూస్: యూరియా కొరత లేకుండా అన్ని చర్యలు తీసుకున్నామని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి ఏపీ చీఫ్ సెక్రటరీ విజయనంద్ దృష్టికి తీసుకువెళ్లారు. గురువారం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో బాపట్ల జిల్లాలకు సంబంధించిన వివరాలను చీఫ్ సెక్రటరీ దృష్టికి కలెక్టర్ తీసుకువెళ్లారు. అన్ని మండలాల్లో రైతులకు చాలినంత యూరియా సిద్ధంగా ఉంచామన్నారు. రైతులకు అవగాహన కల్పిస్తున్నామని వివరించారు. బ్లాక్ బర్లీ పొగాకును జిల్లాలో రూ.81 కోట్ల మేర కొనుగోలు చేశామన్నారు. ఇప్పటివరకు రూ.22 కోట్ల నగదును రైతులకు పంపిణీ చేశామన్నారు. పొగాకు కొనుగోలులో జిల్లాకు ఇచ్చిన లక్ష్యంలో 78 శాతం పురోగతి సాధించామన్నారు. కొనుగోలు వేగం చేశామన్నారు. నిల్వ చేయడానికి గోదాములను గుర్తించి, కొనుగోలు చేసిన పొగాకును తరలిస్తున్నామని వివరించారు. ఈ సమావేశంలో జిల్లా ఇంచార్జి సంయుక్త కలెక్టర్, డిఆర్ఓ జి.గంగాధర్ గౌడ్, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# 'హర్ ఘర్ జల్' పథకం వేగవంతం: జెసి గంగాధర్‌గౌడ్



సూర్య ప్రతినిధి బాపట్ల, మేజర్‌న్యూస్: జిల్లాలో కేంద్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మకంగా మంజూరు చేసిన 'హర్ ఘర్ జల్ జీవన్ మిషన్' పనులను వేగవంతం చేయాలని ఇన్‌ఛార్జ్ జాయింట్ కలెక్టర్ జీ. గంగాధర్ గౌడ్ అధికారులను ఆదేశించారు. గురువారం స్థానిక కలెక్టర్ కార్యాలయంలో జల జీవన్ మిషన్ పథకం అమలు అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జీ.గంగాధర్ గౌడ్ మాట్లాడుతూ, జిల్లాలో ప్రతి ఇంటికి శుద్ధి తాగునీరు అందించడం ప్రధాన లక్ష్యమని చెప్పారు. పనుల నాణ్యత విషయంలో రాజీపడకుండా, గ్రామీణ ప్రాంత ప్రజలకు పరిశుభ్రమైన తాగునీరు అందించడంలో అధికారులు చురుకుగా పని చేయాలని ఆయన సూచించారు. అలాగే, పనులను నిర్ణీత గడువులో పూర్తి చేయడం, గ్రామస్థాయి సమస్యలను తక్షణమే పరిష్కరించడం, ప్రజలతో సమన్వయం సాధించడం ద్వారా పథకం విజయానికి కృషి చేయాలని ఆయన హితబోధన ఇచ్చారు. అనంతరం, 2028 మార్చి నాటికి ప్రతి ఇంటికి తాగునీటి సరఫరా అందించడానికి అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఇ అనంతరాజు, డిఆర్‌డిఎ పిడి శ్రీనివాస్, డిపివో ప్రభాకర్, ఐసిడియస్ పిడి రాధా మాధవి, డ్వామా పిడి విజయలక్ష్మి అధికారులు పాల్గొన్నారు.

## రోటరీ క్లబ్ గురుపూజోత్సవం




పర్చూరు, మేజర్‌న్యూస్: రోటరీ క్లబ్ ఆఫ్ పర్చూర్ సెంట్రల్, పర్చూరు ఆధ్వర్యంలో యద్దనపూడి మండలం జాగర్లమూడి గ్రామంలోని ఏ.ఎస్. ఉన్నత పాఠశాలలో కరస్పాండెంట్ కొల్లా విజయ్ కుమార్ అధ్యక్షతన గురుపూజత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్బంగా 10 మంది ఉపాధ్యాయులుకు ఘనంగా గురుపూజోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా యద్దనపూడి ఎంఈవోలు పుల్లెల సుబ్రహ్మణ్యేశ్వరరావు, చిలుకూరి గోపి పాల్గొన్నారు. క్లబ్ అధ్యక్షుడు తోకల కృష్ణమోహన్ మాట్లాడుతూ రోటరీ సంస్థ ఈ పాఠశాలకు లోగడ విద్యార్థులు కూర్చునెందుకు 65 బల్లలు, ప్రతి సంవత్సరము 10వ తరగతి విద్యార్థులకు పరీక్షా సామాగ్రి, నోటు పుస్తకములు, గతంలో సైకిళ్ళు ఇచ్చినట్లు తెలియజే శారు. ఎంఈఓ సుబ్రహ్మణ్యేశ్వర రావు సర్వేపల్లి రాధాకృష్ణన్ గురించి వివరించారు. కార్యక్రమంలో కార్యదర్శి కోమటి ఆంజనేయులు, నాగబైరు శ్రీనివాసరావు, సభ్యులు కారుమూడి సుబ్బారెడ్డి, కొల్లా సుబ్బారావు, పాఠశాల హెచ్ఎం బెల్లం శ్రీనివాసరావు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



## గణేష్ లడ్డు, కలశం పాటదారులకు సన్మానం

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన సిఎస్‌పురం పట్టణంలో వినాయకచవితి సంధర్భంగా స్థానిక సందుగడ్డ (పులిగడ్డ) ఏర్పాటు చేసిన గణేష్ విగ్రహం నిమజ్జనోత్సవం సందర్భంగా గురువారం గణేష్ లడ్డు, వెండికలశం, డబ్బుల మాలకు వేలంపాటలు నిర్వహించగా కైవసం చేసుకున్నవారిని గణేష్ ఉత్సవ కమిటీ ప్రతినిధులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గణేష్ లడ్డును కశీదు నారాయణ కుటుంబ సభ్యులు 2లక్షల 80వేలు, వెండికలశం మన్నేపల్లి రాయుడు కుటుంబ సభ్యులు 1లక్ష 30వేలు, డబ్బుల మాల పసుపులేటి రమణయ్య 30వేల రూపాయలు దక్కించుకునగా గణేష్ ఉత్సవ కమిటీ ప్రతినిధులు కశీదు నవీన్, మన్నేపల్లి రాయుడు, పి.రమణయ్యలను ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు.

## వినాయకునికి 127 కేజీల లడ్డు



ముండ్లమూరు, మేజర్‌న్యూస్: గణనాథునికి 127 కేజీల లడ్డు ప్రసాదమును భక్తులు అందజేశారు. మండలంలోని శంకరాపురం గ్రామంలో వినాయక వినాయక చవితి పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని స్థానిక రామాలయం వద్ద వినాయక విగ్రహం ఏర్పాటు ఏర్పాటు చేసి పూజలు నిర్వహిస్తున్నారు. గణనాథుడికి ప్రసాదంగా ప్రత్యేకంగా 127 కేజీల లడ్డును తయారు చేయించి భక్తులు అందజేశారు. ఆ గ్రామానికి చెందిన గంగినేని శ్రీనివాసరావు, గంగినేని కోటయ్య, గంగినేని చిరంజీవి అనే అన్నాదమ్ములు ప్రత్యేకంగా లడ్డును తయారు చేయించి అందజేశారు. ప్రతి ఏటా వినాయక వినాయక చవితి సందర్భంగా ఆ ముగ్గురు అన్నదమ్ములు లడ్డును స్వామివారికి అందజేస్తూ ఉంటారు. ఏడాది శివలింగాకారంలో లడ్డును తయారు చేయించారు. ప్రత్యేకంగా తయారు చేయించిన లడ్డు గ్రామ పురవీధులలో మేళతాళాల మధ్య అర్చకులు శేషగిరి శర్మ ఆధ్వర్యంలో పూజలు నిర్వహించి స్వామివారి మండపానికి చేర్చారు. ప్రత్యేకంగా తయారు చేయించిన లడ్డు భక్తులను ప్రజలను ఎంతగానో ఆకట్టుకుంటుంది.

## వినాయకచవితి ఉత్సవాల్లో ఎమ్మెల్యే



బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణం బెస్తపాలెం, రైలుపెటలో శ్రీ బాల గణపతి యూత్ ఆధ్వర్యంలో అదేవిధంగా శారదాపురికాలనీలలో వినాయక చవితి పందిర్ల వద్ద నిర్వహిస్తున్న ఉత్సవాల్లో బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు గొలపల శ్రీనివాసరావు, మందపాటి ఆంద్రేయ, చాపా సోమయ్య, పరిశా రమేష్ గౌడ్, వడ్లమూడి వెంకటేశ్వర్లు, వీరరాఘవులు, కమిటీ సభ్యులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# కోలాహలంగా గణనాథుల నిమజ్జనోత్సవాలు





సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: వినాయకచవితిని పురస్కరించుకుని మండలకేంద్రమైన సిఎస్ పురం పట్టణంలో నెలకొల్పిన గణేష్ విగ్రహాలకు గత తొమ్మిదిరోజులుగా గణేష్ నవరాత్రి ఉత్సవాల పూజలను విజయవంతంగా నిర్వహించి తొమ్మిదవ రోజు గురువారం బొజ్జగణపయ్యల నిమజ్జనోత్స వాలు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఎస్ పురం పట్టణంలోని మెయిన్ రోడ్డు రాములవారి దేవస్థానం, సందుగడ్డ(పులిగడ్డ), ఏనిమెట్ల, మెయిన్ రోడ్డు మహాలక్ష్మమ్మ దేవస్థానం, హైస్కూలు రహదారి, శివాలయంవీధి, యాదవ బజార్, పడమట డిజిపేట రోడ్డు,రహమత్ నగర్ కాలనీ, బెల్లంకొండ కాలేజి, ఇతర ప్రాంతాలు అదేవిధంగా మండలంలోని పలుగ్రామాల్లో గణేష్ విగ్రహాలకు ప్రత్యేక పూజలుచేసి అనంతరం పూలమాలలు పచ్చని తోరణాలతో అలంకరణ చేసిన ట్రాక్టర్లమీద గణేష్ విగ్రహాలను నెలకొల్పి మేళతాళాలు బాణసంచా పేలుళ్ళు, సాంస్కృతిక కార్యక్రమాలు, డిజె శబ్దాలు, మహిళలు యువకులు కేరింతలమధ్య రంగులు గులాములు చల్లుకుంటూ అత్యంత వైభవంగా గణేష్ విగ్రహాలు నిమజ్జనానికి తరలించారు. ఈ సందర్భంగా గణేష్ విగ్రహం దపాల వద్ద దండలు, లడ్డు, కలశం వేలంపాటలు నిర్వహించారు. గణేష్ నిమజ్జనోత్సవాలు సందర్భ ంగా స్థానిక యస్ఐ యం.వెంకటేశ్వర నాయక్ ఆధ్వర్యంలో ప్రత్యేక పోలీసు బందోబస్తు నిర్వహించి ప్రశాంతంగా గణేష్ నిమజ్జనానికి తరలివెళ్లేలా ఏర్పాట్లు పర్యవేక్షించారు. గణేష్ విగ్రహాల నిమ జ్జనాల సందర్భంగా గురువారం సిఎస్ పురం పట్టణ ంలో కోలాహలంగా భక్తజనసందడి నెలకొన్నది.

## బాపట్ల కలెక్టర్‌తో భేటీ అయిన నూకసాని




సూర్య ప్రతినిధి బాపట్ల, మేజర్‌న్యూస్: సూర్యలంకలో ఈ నెల 26, 27, 28 తేదీలలో జరగనున్న బీచ్ ఫెస్టివల్స్ ఏర్పాట్లను సమీక్షించడానికి ఏపీ టూరిజం కార్పొరేషన్ చైర్మన్ నూకసాని బాలాజీ గురువారం జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళితో భేటీ అయ్యారు. మూడు రోజుల కార్యక్ర మాలపై ఆయన సుదీర్ఘ సమీక్ష చేశారు. ఫెస్టివల్ విజయవంతంగా నిర్వహిం చడానికి పూర్తి సహకారం అందిస్తామని బాలాజీ తెలిపారు. బాపట్ల జిల్లాను మంచి టూరిజం హబ్‌గా తీర్చిదిద్దటమే లక్ష్యమని కలెక్టర్ తెలిపారు.



## సాదాసీదాగా మండల సమావేశం

పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: మండల సర్వసభ్య సమావేశం గురువారం సాదాసీదాగా జరిగింది. మండల పరిషత్ కార్యాలయం వద్ద వైస్ ఎంపీపీ దర్శనం నాగయ్య అధ్యక్షతన ఎంపీడీఓ నాసర్ రెడ్డి ఆధ్వర్యంలో సమావేశం జరుగగా. వివిధ శాఖల అధికారులు హాజరై తమ శాఖల నివేదికలను చదివి వినిపించారు. కొంతమంది అధికారులు సమావేశానికి హాజరు కాలేదు. వాళ్లు బాటలోనే ప్రజా ప్రతినిధులు కొంతమంది హాజరు కాలేదు. కార్యక్రమంలో మండలంలోని పలువురు ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్ర నాటక అకాడమి కార్పొరేషన్ డైరెక్టర్‌ను సత్కరించిన ఎమ్మెల్యే

బాపట్ల, టౌన్‌న్యూస్: బాపట్ల పట్టణానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మందపాటి ఆంధ్రయ రాష్ట్ర నాటక అకాడమీ కార్పోరేషన్ డైరెక్టర్‌గా నియమితులైన సందర్భంగా ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజుని మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం ఎమ్మెల్యే మందపాటి ఆంధ్రేయను ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వ్యవసాయ యాజమాన్య పద్ధతులపై అవగాహన



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: పంటలకు సంభంధించి పాటిం చవలసిన యాజమాన్య పద్ధతులపై జిల్లా వ్యవసాయ వనరుల కేంద్రం ఆధ్వర్యంలో గురువారం మండ లంలోని కంభంపాడు గ్రామంలో రైతులకు అవగాహన శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ వనరుల కేంద్రం అధికారి వి.వి.శేషమ్మ, మండల వ్యవసాయ అధికారి జి.మధుబాబు ప్రస్తుతం కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు అందిస్తున్న వ్యవసాయ సంక్షేమ పథకాలు అన్నదాత సుఖీభవ, పియం కిసాన్ గురించి అదేవిధంగా వ్యవసాయ యాంత్రీకరణ, విత్తనాలు భూసార పరీక్షలు గురించి వివరించారు. అదేవిధంగా భూసార పరీక్షల ఫలితాలు ఆధారంగా ఎరువుల ఉపయోగం, వివిధ పంటలకు సంభందించి తెగుళ్ల నివారణ అధిక దిగుబడి సాధించడానికి తీసుకోవలసిన యాజమాన్య పద్ధతులపై అవగాహన కల్పిం చారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికా రులు వి.వి.శేషమ్మ, జి.మధుబాబు, ఎంపిఇఓ పావలి శ్రీనివాసులు, వ్యవసాయ సహాయకులు పి.రమ్య, రైతులు పాల్గొన్నారు.

## ఎరువులు ఎక్కువ ధరకు విక్రయిస్తే చర్యలు



ముండ్లమూరు, మేజర్‌న్యూస్: ఎరువులు ఎమ్మార్పీ ధరలకంటే ఎక్కువ రేటుకు విక్రయిస్తే అతివారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు. ఎంపీడీవో ఆఫీస్ కార్యాలయంలో ముండ్లమూరు మండల ఎన్ఫోర్స్మెంట్ టీం ఆధ్వర్యంలో విత్తనాలు ఎరువులు పురుగుమందు డీలర్లు, వ్యవసాయ సొసైటీ, రైతు సేవ కేంద్రల సిబ్బందికి శిక్షణ, అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్ లక్ష్మీనారాయణ సబ్ ఇన్స్పెక్టర్ కమలాకర్, మండల వ్యవసాయ అధికారి తిరుమలరావు పాల్గొనడం జరిగింది.ఎరువులు డీలర్లు మీ దగ్గర ఉన్న ఎరువులు వివరాలు స్టాక్ రిజిస్టర్‌లో ఎంటర్ చేయాలి. అదే విధంగా రైతులకు ఎప్పటికప్పుడు బిల్లులు ఇవ్వాలి. అదేవిధంగా ఈ పాస్ యంత్రంలో ఉన్న స్టాకు భౌతికంగా ఉన్న స్టాకు సమానంగా ఉండేలా చూసుకోవాలి. ప్రతి ఒక్కరూ స్టాక్ రిజిస్టర్లు బిల్ బుక్స్ అప్డేట్లో ఉంచుకోవాలని తెలియజేశారు. అదేవిధంగా ఎరువులు యం.ఆర్.పి కన్నా ఎక్కువ ధరకు అమ్మినట్లయితే అట్టి డీలర్ల పై ఎరువుల నియంత్రణ చట్టం 1985 ప్రకారం తగు చర్యలు తీసుకోబడును అన్నారు. మండలంలో ఎరువులు కొరత సృష్టితే అటువంటి డీలర్ల పై తవ చర్యలు తీసుకోబడునని తెలిపారు.



## ముప్పవ వెంకట రమణారావు సత్కారం

చీరాల, మేజర్‌న్యూస్: భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు ముప్పవ వెంకటరమణ రావుకు రాష్ట్ర స్థాయిలో స్వచ్ఛ ఆంధ్ర మిషన్ కార్పొరేషన్‌లో రాష్ట్ర డైరెక్టర్‌గా నియమితులైన సందర్భంగా చీరాల బీజేపీ పార్టీ ఆఫీసులో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ అరవపల్లి కుమార్, పట్టణ అధ్యక్షురాలు గుర్గండి భవాని, జిల్లా ప్రధాన కార్యదర్శి కాకర్ల వెంకటేశ్వరరావు, జిల్లా యువ మోర్చా అధ్యక్షులు నాసిన మణికుమార్ పట్టణ ప్రధాన కార్యదర్శి గోలి సాయి, చీరాల రూరల్ మండల అధ్యక్షులు మనోహర్ రెడ్డి, సీనియర్ నాయకులు తడవర్తి చంద్రశేఖర్, వేమూల వెంకటేష్, మేడికొండ భరణి, తదితరులు పాల్గొన్నారు.



## నిమజ్జనానికి తరలిన గణనాథుడు

దొనకొండ, మేజర్‌న్యూస్: వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలు గ్రామ గ్రామాన ఘనంగా నిర్వహించుకున్నారు. గ్రామాల్లో విగ్రహాలు ఏర్పాటు చేసుకోని ఉదయం సాయం త్రం ప్రత్యేక పూజలు నిర్వహించారు మండలంలోని ఇండ్లచెరువు గ్రామంలో టీడీపీ శ్రేణులు ఏర్పాటు చేసుకున్న విగ్రహాని గురువారం నిమజ్జనానికి తరలించారు. గ్రామం లోని ప్రతి ఒక్కరు పూజ కార్యక్రమంలో పాల్గొని కొబ్బరి కాయలు కొట్టి మొక్కులు తీర్చుకున్నారు. నిమజ్జనం సంద ర్భంగా బుధవారం రాత్రి అన్నదాన కార్యక్రమం నిర్వహిం చారు. నిమజ్జనానికి తరలించే సమయంలో బాణా సంచా కాలుస్తూ రంగులు చలుకుంటూ కోలాహలంగా ఊరేగిం పుగా వెళ్ళారు. వినాయకుని లడ్డు గ్రామానికి చెందిన పత్తి వైష్ణవి నలభై వేల రూపాయలకు కేవసం చేసుకున్నారు.

## పాఠశాల ఉపాధ్యాయులు రమేష్‌కు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు



కొనకనమిట్ల, మేజర్‌న్యూస్: మండలంలోని చింతగుంట్ల హరిజనవాడ ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు వి రమేష్ కు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు లభించింది. 15 సంవత్సరాల ఉపాధ్యాయ వృత్తిలో ఎఫ్ ఎల్ ఎన్, టీ ఎ ఆర్ ఎల్ శిక్షణలో జిల్లా రిసోర్స్ పర్సన్, రాష్ట్ర రిసోర్స్ పర్సన్ గా పని చేసి గుర్తింపు పొందారు. ఆంగ్ల శిక్షణ కోసం బెంగుళూరు కి, టి.ఎల్.ఎమ్ తయారీ శిక్షణకు మైసూర్ వెళ్లారు. 2023 సంవత్సరంలో స్పందన ఈథ అవార్డు, 2025లో ఈఈఎంటి అవార్డు ను పొందారు. పాఠశాల ఆవరణలో మొక్కలు నాటడం, వివిధ కార్యక్రమాలు చేపట్టి విద్యార్థుల తల్లిదండ్రుల మన్ననలు పొందారు . జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును పొందిన రమేష్ ను జన విజ్ఞాన జిల్లా ఉపాధ్యక్షులు దాసరి గురు స్వామి,ఆ పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థి తల్లిదండ్రులు అభినందనలు తెలిపారు.

## జీఎస్టీ స్లాబ్స్‌లో చారిత్రాత్మక మార్పులు: ఏలూరి




మార్టూరు, మేజర్‌న్యూస్: ప్రధాని నరేంద్రమోదీ దూరదృష్టి నాయకత్వంలో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ సమర్థవంతమైన మార్గదర్శకత్వంలో జీఎస్టీ వ్యవస్థలో చారిత్రాత్మక మార్పులు చోటుచేసుకున్నాయని బీజేపీ నేత డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి అభిప్రాయపడ్డారు. జీఎస్టీ స్లాబ్స్ పాలసీపై విలేకరులతో ఆయన మాట్లాడుతూ నూతన జీఎస్టీ స్లాబ్స్ పాలసీతో ముందుగానే యావత్ దేశ ప్రజలకు దీపావళి కానుక లభించిందని తెలిపారు. రైతుల నుండి వ్యాపారవేత్తల వరకు, కొట్లాది కుటుంబాలకు, ముఖ్యంగా కుటీర పరిశ్రమలకు పురోభివృద్ధికి చేయూతనిస్తుందని అన్నారు. ముఖ్యంగా దేశానికి వెన్నెముక అయిన రైతులకు పెద్ద ఊరట లభించిందని అన్నారు. ట్రాక్టర్ టైర్లు, ట్రాక్టర్లు, బయో-పెస్టిసైడ్స్, డ్రిప్ ఇరిగేషన్ సిస్టమ్స్, వ్యవసాయ యంత్రాలపై జీఎస్టీని 18, 12 శాతం నుండి 5 శాతానికి తగ్గించారని తెలిపారు. అలాగే నిత్యావసర వస్తువులపై కూడా పెద్ద మొత్తంలో జీఎస్టీ తగ్గింపు వచ్చిందన్నారు. ఆరోగ్య రంగానికి, హెల్త్, లైఫ్ ఇన్సూరెన్స్‌పై జీఎస్టీ పూర్తిగా తొలగించారని గుర్తుచేశారు. ఈ నూతన జీఎస్టీ సంస్కరణలు ప్రజలకు ఊరటను కలిగించడమే కాకుండా, చిన్న వ్యాపారులు, ఎమ్ఎస్ఎమ్ఈలకు కూడా మేలు చేస్తాయని ఆయన అన్నారు. అభిప్రాయపడ్డారు. వస్తువులు చవకగా అందుబాటులోకి రావడం వల్ల సాధారణ ప్రజలకు సౌలభ్యం పెరుగుతుందని, అదే సమయంలో దేశ ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతుందని ఏలూరి రామచంద్రారెడ్డి తెలిపారు.

## గురుపూజ దినోత్సవ శుభాకాంక్షలు : ఎంపి మాగుంట



ఒంగోలు, మేజర్‌న్యూస్: ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి గురుపూజ దినోత్సవ శుభాకాంక్షలను తెలియజేశారు. మాజీ రాష్ట్రపతి, ప్రముఖ విద్యావేత్త, ఉపాధ్యాయ వృత్తికే గౌరవం తెచ్చిన డా. సర్వేపల్లి రాధాకృష్ణన్ జ్ఞాప కార్థం ఆయన జయంతి నాడే దేశంలో గురుపూ జోత్సవం, ఉపాధ్యాయ దినోత్సవం ప్రజలందరు జరుపుకుంటారు. నలంద, తక్షశిల, పుష్పగిరి లాంటి విశ్వవిద్యాలయాల ద్వారా ప్రపంచానికి జ్ఞానాన్ని అందించడంలో భారతీయ గురువులు పూర్వం చేసిన, నేడు చేస్తున్న కృషి ఎనలేనిది. ప్రపంచంలో ఎన్ని వేల వృత్తులు వున్నా ఆ వృత్తి దారులందరినీ తయారు చేసే వృత్తి ఉపాధ్యాయ వృత్తి. మన పిల్లలకు విద్య, వివేకం, విలువలు నేర్పి వారిని ఆదర్శ విద్యార్థులుగాను, ఉత్తమ పౌరులుగాను తీర్చిదిద్దవల్సిందిగా ఉపాధ్యాయులను కోరుచూ ఈ రోజు మనం గురుపూజోత్సవాన్ని ఆనందంగా జరుపుకొని, వారికి వందనాలు అర్పించి, గౌరవించాలని కోరుచూ జిల్లా ప్రజలకు ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం



ఉలవపాడు, మేజర్‌న్యూస్: మండల విద్యాశాఖ, ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య సంయుక్త ఆధ్వర్యంలో ఉలవపాడులోని స్థానిక విద్యావనరుల కేంద్రం నందు ఉపాధ్యాయ దినోత్సవ కార్యక్రమం మండల విద్యాశాఖాధికారి పీవీవీ రత్నం అధ్యక్షతన గురువారం ఘనంగా జరిగింది. ఉపాధ్యాయ వృత్తి ఔన్న త్యాన్ని, ఉపాధ్యాయులు చేసిన గొప్ప సేవలు గురించి తెలిపారు. ఈ సంద ర్భంగా మండల స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎన్నికైన జి.రాంబాబు, పీవీ రత్నకుమారి, డి.వెంకటేశ్వర్లు, బి.కోటేశ్వరరావు ఎం.అరుణ కుమారిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి పివి రమణయ్య, ఉపాధ్యాయ సంఘాల నాయకులు, మండల పరిధిలోని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## లడ్డును రూ.10,1000లకు దక్కించుకున్న సత్యనారాయణ



వెలిగండ్ల, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో నెలకొల్పిన వినాయక విగ్రహాలను 9వ రోజు నిమజ్జన కార్యక్రమం ఘనంగా నిర్వహించుకు న్నారు. మండల పరిధిలోని కంకణం పాడు వెలిగండ్ల, గన్నవరం, మొగల్లూరు, ఉమ్మడి చెరువు, నాగిరెడ్డిపల్లి, మరపు గుంట్ల, కొట్టాలపల్లి తదితర గ్రామాల్లో వినాయకుని విగ్రహాలను గురువారం గొల్లపల్లి చెరువులో నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల ప్రజలు వినాయక విగ్రహం కార్యక్రమంలో పాల్గొన్నారు. మండల కేంద్రమైన వెలిగండ్లలో లడ్డు పాట వేలం ఫ్రీగా గ్రామానికి చెందిన తాడువాయి సత్యనారాయణ లక్ష వెయ్యి రూపాయలకు పాట పాడిన దక్కించుకున్నాడు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఫ్రెషర్స్ డే వేడుకలు




కనిగిరి, మేజర్‌న్యూస్: పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపల్ పి.రమణారెడ్డి అధ్యక్షతన ఫ్రెషర్స్ డే వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన జన విజ్ఞాన వేదిక అధ్యక్షులు మాలకొండ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు ఇష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అన్నారు. ఉపాధ్యాయులు చెప్పిన పాఠాలు శ్రద్ధగా విని భవిష్యత్తును బంగారు బాటగా మలుచుకోవాలని సూచనలు చేశారు. ఈ సందర్భంగా విద్యార్థిని, విద్యార్థులు ఆనందోత్సాహాలతో పలు సాంస్కృతిక కార్యక్రమాలతో సందడి చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ జె.ఉషా రాణి, కళాశాల లెక్చరర్లు కాశీంపీరా, చెన్నకేశవులు, రవీంద్ర, పద్మజా రామరాజు, సురేష్, నాగమణి గురవమ్మ, వెంకటరాజు, కోటి సాహెబ్, కోటేశ్వరరావు, మునుస్వామి, ప్రమోద్, మహబూబ్ బాషా, విద్యార్థులు పాల్గొన్నారు.

# జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులకు ఐదుగురు ఎంపిక



దర్శి మేజర్‌న్యూస్: మండలంలో వివిధ పాఠశాలల్లో పనిచేస్తున్న ఐదుగురు ఉపాధ్యాయులు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులకు ఎంపిక య్యారు. భారత మాజీ రాష్ట్రపతి విద్యా వేత్త సర్వేపల్లి రాధాకృష్ణ పుట్టినరోజు సెప్టెంబర్ 5వ తేదీన ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రభుత్వయేటా నిర్వహిస్తుంది. ఈ సందర్భంగా గురువులను సన్మా నించడం ఆనవాయితీగా వస్తుంది. ప్రకాశం జిల్లా పరిధిలో ఈ ఏడాది 53మంది ఉపాధ్యాయంలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక అయ్యారు. అందులో దర్శి మండలంలో ఐదుగురు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులకు ఎంపికయ్యారు. సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులు ఎర్ర ఓబన్న పల్లి లంకోజన పల్లి రాజంపల్లి పాఠశాలలో పనిచేస్తున్న బోగడపాటి అనసూయమ్మ చక్రధర్ వెంకటేశ్వరరావు అలాగే స్కూల్ అర్జెంట్ విభాగంలో షేక్ కబీర్ తూర్పు వెంకటాపురంలో తెలుగు ఉపాధ్యాయులకు పనిచేస్తున్న గుర్రం మల్లికార్జున ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక అయ్యారు. ఒంగోలులో శుక్రవారం జిల్లా అధికారుల చేతుల మీదుగా జ్ఞాపిక ప్రశంసాపత్రం అందుకుంటున్న సందర్భంగా సహచర ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

# సూర్య కథనానికి స్పందన

**‘ఆవులమంద ఈ క్రాప్‌లో నిర్లక్ష్యం’ కథనానికి స్పందించిన తహసీల్దార్ రజినీకుమారి**

**ఆవులమంద రైతు సేవా కేంద్రం సందర్శన, రికార్డులు పరిశీలన**

**అవసరమైన మేరకు యూరియాను తీసుకోవాలని రైతులకు సూచన**






సూర్యప్రతినిధి, ఒంగోలు: సూర్య కథనానికి వేగవంత స్పందన లభించింది. ‘ఆవులమంద తీ క్రాప్‌లో నిర్లక్ష్యం’ అనే వార్త బుధవారం సూర్య పేపర్‌లో వార్త ప్రచురితం అయ్యింది. దీంతో వేగవంతంగా స్పందించిన తహశీల్దార్ రజినీ కుమారి తన సిబ్బందితో కలిసి గురువారం రైతు సేవా కేంద్రను సందర్శించారు. రైతులతో మాట్లాడారు. రికార్డులను పరిశీలించారు. ఆవులమంద రైతు సేవా కేంద్రం పరిధిలో ఇప్పటి వరకు 42 మెట్రిక్ టన్నుల యూరియా, 12 మెట్రిక్ టన్నుల డిఏపి 354 మంది రైతులకు సరఫరా చేయడం జరిగింది. ఇప్పటి వరకు సుమారుగా 650 ఎకరాలలో వరి నాట్లు పూర్తి చేసుకోవడం జరిగింది. కొంత మంది రైతులు ఎరువులు మరలా దొరకవు అనే ఉద్దేశంతో ఒకే సారి తీసుకోవచ్చు అని వస్తున్నారు. వారికి వివరంగా ఇప్పుడు వేసే అవసరం మేరకే యూరియా తీసుకోవలెను అని మన జిల్లాలో ఎక్కడా ఎరువుల కొరత లేదని ఎప్పటికప్పుడు అవసరం మేరకు రైతులకు యూరియా ఇండెంట్ పెట్టి తెప్పించడం జరుగుతుందని తెలియజేశారు. అధి కంగా యూరియా వాడడం వలన పురుగులు, తెగుళ్ల ఎక్కువ వచ్చి రైతులకు పెట్టుబడి పెరిగి, దిగుబడి తగ్గడంతో పాటు నేలలు కూడా నిస్సారమవుతున్నాయని తెలియజేశారు. రైతులందరూ ప్రస్తుతం వేసేటటువంటి అవసరం మేరకు మాత్రమే యూరియా తీసుకోవాలని తహశీల్ధార్ రజినీ కుమారి సూచించారు.

## మంత్రి నిమ్మలతో ఎమ్మెల్యే ఏలూరి భేటీ

**మొదటి పేజీ తరువాయి** స్కీములను పట్టించుకున్న నాథుడు లేడని, స్కీములు అన్ని శిథిలావస్థకు చేరి పని చేయడం లేదని సాగునీరు లేక రైతులు తీవ్ర అవస్థలు ఎదుర్కొంటున్నారని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సొంత నిధులతో తీవ్ర నిర్లక్ష్యానికి గురైన స్కీముల పునరుద్ధరణకు అంచనాలు రూపొందించినట్లు వెల్లడించారు. పర్చూరు నియోజకవర్గంలో లిఫ్ట్ ఇరిగేషన్ పథకాల పునరుద్ధరణకు అవసరమైన నిధుల మంజూరు చేసి వేలాది ఎకరాలకు సాగునీరు ఇచ్చేలా చొరవ చూపాలని ఎమ్మెల్యే ఏలూరి మంత్రిని కోరారు. గతంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నియోజకవర్గ పర్యటన నేపథ్యంలో ఈ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీముల సమస్యను వెల్లడించినట్లు దీనిపై సీఎం సానుకూలంగా స్పందించి సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారని వెల్లడించారు. మొత్తం 49స్కీముల పునరుద్ధరణ కు చర్యలు తీసుకోవాలని మంత్రిని కోరారు. ప్రధానంగా స్కీములకు ట్రాన్స్‌ఫార్మర్లు, మోటార్లు, పంప్‌సెట్లు, పైప్‌లైన్లు, ఎలక్ట్రికల్ సామగ్రి దెబ్బతిన్న తక్షణమే మరమ్మతులు అవసరమని చెప్పారు. ఈ పనులు చేపడితే ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాల రైతులు, కౌలు రైతులు లబ్ధిపొందుతారని ఎమ్మెల్యే ఏలూరి పేర్కొన్నారు. దీనికి మంత్రి నిమ్మల సానుకూలంగా స్పందించారు.

## నల్లబర్లీ పొగాకు కొనుగోలుకు అనుమతివ్వాలి

**మొదటి పేజీ తరువాయి** ప్రైవేటు డీలర్ల ద్వారా రైతులకు పూర్తిస్థాయిలో యూరియాను అందుబాటులో ఉంచామన్నారు. ప్రతిరోజు ఆయా కేంద్రాలలో నిలువ ఉన్న యూరియా వివరాలను డిస్‌ప్లే చేసేలా చర్యలు తీసుకుంటున్నట్లు ఆమె చెప్పారు. జిల్లాలో ఏర్పాటు చేయనున్న రిలయన్స్ కంప్రెస్డ్ బయో గ్యాస్ ప్లాంట్ల కోసం అవసరమైన భూమిని త్వరలోనే సంబంధిత యాజమాన్యానికి అప్పగించేలా చర్యలను వేగవంతం చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో డిఆర్ఓ బీ. చిన ఓబులేసు, ఇరిగేషన్ ఎస్.ఈ. వరలక్ష్మి, జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాసరావు, డీఎంహెచ్వో వెంకటేశ్వర్లు, డిసిహెచ్ఎస్ శ్రీనివాస నాయక్, డిపిఓ వెంకటేశ్వరరావు, జడ్పీ సీఈవో చిరంజీవి, మార్క్ఫెడ్ జిల్లా మేనేజర్ హరికృష్ణ, ఒంగోలు మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వరరావు, డిఆర్డిఏ పిడి నారాయణ, ‘మీకోసం’ ఆడిట్ విభాగ నోడల్ ఆఫీసర్ శ్రీధర్ రెడ్డి, భూగర్భ నీటి వనరుల శాఖ అధికారులు పాల్గొన్నారు.

## ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించాలి

**మొదటి పేజీ తరువాయి** తీసుకువెళ్లాలన్నారు. ఔట్ సోర్సు ప్రాతిపదికన భర్తీ అయ్యి, ఎలాంటి ఆమోదం లేకుండా సెలవు పెట్టిన వారిని తొలగించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. నిర్దిష్ట విధుల్లోకి తీసుకున్న వారితో ఆ పనులే చేయించాలని చెప్పారు. ఐసీయూ, ఎం.ఎన్.సి.యు విభాగాలలో భద్రతకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని కలెక్టర్ ఆదేశించారు. ఫైర్ ఆడిట్, పారిశుధ్యము, సెక్యూరిటీ, తాగునీటి వసతులపైనా ఆమె ఆరా తీశారు. ఈ సమావేశంలో సూపరింటెండెంట్ డాక్టర్ మాణిక్యాలరావు, ఆయా విభాగాల వైద్యులు, చీమకుర్తి సి.హెచ్.సీ. సూపరింటెండెంట్ డాక్టర్ వేణుగోపాల రెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## హౌసింగ్ రుణం కోసం ఫోర్జరీ

**మొదటి పేజీ తరువాయి** చేపట్టారు. ఇంటి డాక్యుమెంట్ 2916 /2023 నెంబర్ గల సర్వే నంబర్ 364 లోని 123 చదరపు అడుగుల విస్తీర్ణం గల ఇంటికి ఆదాని ఫైనాన్స్ నందు లోన్ ఇప్పించడానికి ఒంగోలుకు చెందిన మధ్యవర్తి భాష అనే వ్యక్తి ముందుకొచ్చి ఇలా దొంగ డాక్యుమెంట్ సృష్టించారని తెలిసింది. దీనిపై తహసిల్దార్ శాంతిని వివరణ కోరగా బ్యాంక్ యాజమాన్యాన్ని పోలీసులకు ఫిర్యాదు చేయమని తెలిపారు. అయితే సంతకం ఫోర్జరీ అయినది తహసీల్దార్ సంతకం కావున వాస్తవానికి తహసిల్దార్ ఫిర్యాదు చేయాలని, అలా కాకుండా బ్యాంకు యాజమాన్యం పోలీసులకు ఫిర్యాదు చేయమనడంలో అర్థం లేదని పలువురు అంటున్నారు. ఈ డాక్యుమెంట్ ఆగస్టు నెలలో తయారు చేసినట్లు తెలిసింది. ఈ ఘటన జరిగి మూడు రోజులు అవుతున్నా ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంపై అనుమానాలకు తావిస్తోంది.

## సూపర్ సిక్స్ పథకాలతో చరిత్ర సృష్టించాం

**మొదటి పేజీ తరువాయి** నిదర్శనం స్త్రీశక్తి పథకం. స్త్రీ శక్తి పథకం ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా అక్కచెల్లెమ్మలు ఉచిత బస్సు ప్రయాణం చేస్తూ ఆర్థికంగా వెసులుబాటు అందుకుంటున్నారని అన్నారు. మహిళా సాధికారత, స్వావలంబనకే తెలుగుదేశం పార్టీ ప్రాధాన్యత ఇస్తుందని మహిళలకు అవకాశాలు ఇస్తే అద్భుతాలు చేస్తారని అన్నారు.అదే నమ్మకంతో సీఎం చంద్రబాబు సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తున్నారని చెప్పారు. కార్యక్రమంలో కూటమి నాయకులు, ఆర్టీసీ అధికారులు పాల్గొన్నారు.



## గృహప్రవేశ వేడుకల్లో ప్రజాప్రతినిధులు, నాయకులు

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని డిజిపేట పంచాయతీ ఒబ్బిరెడ్డిపల్లెకు చెందిన వైయస్ఆర్ టియుసి జిల్లా అధ్యక్షుడు, మితికేల గురవయ్య కుమారుడు చెన్నై వైసిపి ఐటివింగ్ కన్వీనర్ మితికేల వరుణ్ కుమార్ రమ్య దంపతుల నూతన గృహప్రవేశ వేడుకల్లో కనిగిరి నియోజకవర్గ వైసిపి ఇంచార్జి దద్దాల నారాయణ, మండల పరిషత్ అధ్యక్షుడు మూడమంచు వెంకటేశ్వర్లు, జడ్పిటిసి మేకల శ్రీనివాసులు యాదవ్,వైస్ ఎంపిపి దుగ్గిరెడ్డి ప్రతాప్ రెడ్డి, పలువురు మండల నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన పూజాకార్యక్రమంలో పాల్గొని మితికేల కుటుంబసభ్యులను ఆశీర్వదించి నూతన గృహప్రవేశ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మండలానికి చెందిన ప్రజాప్రతినిధులు, నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

## ఏబీఆర్ కళాశాలలో అతిథి అధ్యాపకుల నియామకానికి దరఖాస్తులు



రేపల్లె, మేజర్‌న్యూస్: స్థానిక శ్రీ ఏ బి ర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో అతిథి అధ్యాపకుల నియమకానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపల్ డా. టి సి రవి చంద్ర కుమార్ గురువారం తెలిపారు. కామర్స్, జంతుశాస్త్రం కంప్యూటరు సైన్స్ విభాగాల నందు ఖాళీలు ఉన్నట్లు తెలియ చేశారు. సంబంధిత సబ్జెక్టు నందు పి. జి లో 55% శాతం మార్కులు కలిగి ఉన్న వారు అర్హులు. ఎస్సీ ఎస్టీ అభ్యర్థులకు 50% మార్కులు ఉండాలి. ఎన్ ఈ టి ఎస్ ఈ టి/ఎస్ ఎల్ ఈ టి పీహెచ్డీ ఉన్న అభ్యర్థులకి ప్రాధాన్యత ఇవ్వబడును అని తెలియచేసారు. అర్హత కలిగిన అభ్యర్థులు 10-09-2025 న ఉదయం 11 గంటలకు ఒరిజినల్ సర్టిఫికేట్ ల తో కళాశాల లో జరిగే ఇంటర్వ్యూకి హాజరు కావాలి అని తెలియచేశారు.



## విద్యార్థుల హాజరు శాతం పెంచాలి

టంగుటూరు, మేజర్‌న్యూస్: విద్యార్థుల హాజరు శాతం పెంచాలని జిల్లా విద్యాశాఖ అధికారి ఏ.కిరణ్ కుమార్ పేర్కొన్నారు. మండలంలోని తూర్పునాయుడుపాలెం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను గురువారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సంవత్సరం కూడా పదవ తరగతి పరీక్ష ఫలితాలలో నూటికి నూరు శాతం విజయాలు సాధించాలని చెప్పారు. అలాగే సిబ్బందితో సమావేశమై టీచర్ హ్యాండ్ బుక్ అసెస్మెంట్ పుస్తకాల మార్కుల ఆన్లైన్ గురించి చర్చించారు. నేడు జరుగునున్న గురుపూజోత్సవ సందర్భంగా సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ బిసిఈబి సెక్రెటరీ ఎం.శ్రీనివాసరావు, మండల విద్యాశాఖ అధికారి టి.మహతి బాలాజీ, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎన్వి సుధారాణి, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎరువుల దుకాణాలు, గోడౌన్లు ఆకస్మిక తనిఖీ





పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: పెద్ద దోర్నాల లో విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ అడిషనల్ ఎస్పి కొల్లి శ్రీనివాసరావు ఆదేశాల మేరకు విజిలెన్స్, ఎన్ఫోర్స్మెంట్ అధికారులు దోర్నాల లోని 6 ఎరువుల షాపులపై తనిఖీ నిర్వహించా రు. ఇందులో భాగంగా షాపుల లైసెన్స్‌లు, రికార్డ్స్, స్టాక్‌ను పరిశీలించి 3 షాపులలో డీలర్స్ స్టాక్ నిల్వలను సరిగా నిర్వహించనందుకు 35.700 మెట్రిక్ టన్నుల ఎరువులు వాటి విలువ రూ.9,84,415లు అమ్మకాలు నిలు పుదల చేసి షాపు యజమానులకు నోటీ సులు ఇవ్వడం జరిగింది. షాపు డీలర్స్ రికా ర్డులు సరిగా నిర్వహించారు. స్టాకు నిల్వలను సరైన వరుస క్రమంలో అమర్చుకోవలసినదిగా ఆదేశించారు. రైతులకు ఎరువులను సక్రమంగా అందు బాటులో ఉంచాలని. ఈ తనిఖీలో విజిలెన్స్, ఎన్ఫోర్స్మెంట్ సిఐ ఎన్.ఎస్.ఎస్. అపర్ణ, తహసీల్దార్ వివిఎస్.పాల్, వ్యవసాయ అధికారి డి.జవహర్ లాల్ నాయక్, అసిస్టెంట్ జియాలా జిస్ట్ ఎన్. అనిత, కానిస్టేబుల్ సురేష్ పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలకు ఎస్టీయు సన్మానం



కర్లపాలెం, మేజర్‌న్యూస్: ఉపాధ్యాయ దినోత్సవంను పురస్కరించుకొని మండల ఎస్టీయూ సంఘం ఆధ్వర్యంలో కర్లపాలెం ఎంవి రాజుపాలెం ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయులను సన్మానించారు.ముదునూరి శ్రీనివా స రాజు, ప్రత్తిపాటి సుభాషిణి జి. రామారావు, బత్తుల సుబ్బారావు,ఎం.రత్నప్రమేష్ బాబు ,శ్రీహరి ,గిరిజా కుమారి , టి.యేసుమ్మ , కందుల దుర్గాప్రసాద్ ,పల్లెబోయిన శివపార్వతి ,సయ్యద్ జమీర్ తదితర ఉపాధ్యాయులను శాలువా, పులమాలలతో సన్మానించి జ్ఞాపకను అందజేశారు. కార్యక్రమంలో నర్రా సుబ్బారావు, బొంత వెంకటేశ్వర్లు,ఐదుగు శ్రీని వా ఓసరావు, గుడివాడ అమరనాథ్, గుదారం కయ్య, ఓగిబో యిన శ్రీనివాసరావు,ఎన్ వి సుభాని,పి నాగరా జు తదితర ఎస్టీయూ సంఘ నాయకులు పాల్గొన్నారు.

## ఉప్పూడి గ్రామం గుడ్ అగ్రికల్చర్ ప్రాక్టీస్‌కు ఎంపిక





రేపల్లె, మేజర్‌న్యూస్: గుడ్ అగ్రికల్చరల్ ప్రాక్టీస్ పొలంబడి ఈ గ్రామాన్ని ఎంపిక చేయడం జరిగి oదని సహాయ వ్యవసాయ సంచాలకులు అద్దేపల్లి లక్ష్మి తెలిపారు. గురువారం రేపల్లె మండలంలోని ఉప్పూడి గ్రామంలో పొలంబడి కార్యక్రమాన్ని మండల వ్యవసాయ అధికారి మహేష్ బాబు నిర్వహించారు ఈ ఈ సందర్భంగా ఏ.డి. ఏ మాట్లాడుతూ గుడ్ అగ్రి కల్చరల్ ప్రాక్టీస్ పొలంబడి ఉప్పూడి గ్రామాన్ని ఎంపిక చేయడం జరిగిందని దీనిలో 25 మంది రైతులు ఉంటారు వారిని ఆధునిక వ్యవసాయ పద్ధతులు సమతుల్యతమైనటువంటి ఎరువులు నీటి మొదలగునటువంటి సమగ్ర వ్యవసాయ పద్ధతులను అవలంబించి నాణ్యమైన దిగబడులు పొందేలాగా ఈ కార్యక్రమం ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్ ఎక్స్పరిమెంట్ ద్వారా రైతు లకు 25% 50 శాతం ఆకుల కత్తిరింపు పక్షిస్థావరాల ఏర్పాటు మొదలగునటువంటి పద్ధతులను రైతులకు తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో రైతులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## దారుణహత్యకు గురైన యువకుడు






బేస్తవారిపేట, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని బేస్తవారిపేటలో యువకుడు దారుణ హత్యకు గురయ్యాడు. గుర్తుతెలియని వ్యక్తులు కత్తితో దాడి చేసి తర్వాత పెట్రోల్ పోసి నిప్పంటించారు. స్థానికులు ఇచ్చిన సమాచారంతో సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని పరిశీలించారు. మృతుడు కంభం మండలం దర్గా గ్రామానికి చెందిన గాలి చిన్న బ్రహ్మయ్య(24)గా పోలీసులు గుర్తించారు. జరిగిన సంఘటనపై దర్యాప్తు చేస్తున్నామని సీఐ మల్లికార్జున అన్నారు. ఎవరో కావాలని ఉద్దేశపూర్వకంగా యువకుడిని హత్య చేసినట్లు కుటుంబ సభ్యులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఎస్ఐ రవీంద్రారెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.



## యూరియాను అక్రమంగా తరలిస్తే కఠిన చర్యలు

కనిగిరి, మేజర్‌న్యూస్: యూరియాను బ్లాక్ మార్కెట్‌కు తరలిస్తే చట్ట రీత్యా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని కనిగిరి డిఎస్పీ పి.సాయి ఈశ్వర్ యస్వంత్ హెచ్చరించారు. గురువారం ఫెర్టిలైజర్స్ దుకాణం యజమానులు, వ్యవసాయ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ యూరియాను అవసరమైన రైతులకు సక్రమంగా పంపిణీ చేయాలన్నారు. యూరియాను నిల్వలు ఉంచి అధిక ధరలకు విక్రయిస్తే సహించేది లేదని దుకాణదారులకు తెలియజేశారు. నిజమైన రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సకాలంలో ఎరువులు లభించేలా పోలీసులు, రెవెన్యూ, వ్యవసాయ అధికారులకు సహకరించాలని సూచించారు. ఈ సమావేశంలో ఏఓ షేక్ జైనులాబ్దిన్, ఎస్సై టి.శ్రీరామ్, ఎరువుల దుకాణదారులు పాల్గొన్నారు.



## కోటిరెడ్డి పెద్దకర్మలో బిజెపి నాయకులు

గిద్దలూరు, మేజర్‌న్యూస్: మాజీ జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు పివి శివారెడ్డి తండ్రి కోటి రెడ్డి పెద్ద కర్మ కార్యక్రమం ఒంగోలు నాంచరెడ్డి పాలెం గ్రామంలో కోటిరెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు అభిరుచి మధు, గిద్దలూరు పట్టణ అధ్యక్షులు అప్పిశెట్టి ఉదయ్ శంకర్, ప్రకాశం జిల్లా మాజీ జిల్లా ఉపాధ్యక్షులు భవనాసి వెంకట రామాంజనేయులు, గిద్దలూరు పట్టణ బీజేపీ ఉపాధ్యక్షులు కొప్పరపు వెంకటేశ్వర్లు, మాజీ జిల్లా కార్యదర్శి రాజశేఖర్ పాల్గొన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయులుగా ముగ్గురు ఎంపిక







సి.ఎ.స్.పురం, మేజర్ న్యూస్: ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా మండలంలోని ముగ్గురు ఉపాధ్యాయులు జిల్లాస్థాయి ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికయ్యారు. ఉత్తమ ఉపాధ్యాయులుగా మండలంలోని ఆనికాళ్ళపల్లె ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలుగా పనిచేస్తున్న జె.భారతి, నల్లమడుగుల జడ్పీహైస్కూలు ఫిజిక్స్ అసిస్టెంట్ వై.వి.సుబ్బా రావు, డిజిపేట జడ్పీ హైస్కూలు గణితం అసిస్టెంట్ జి.వెంకటేశ్వర్లును ఎంపిక చేశారు. శుక్రవారం ఒంగోలులో జరుగు ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఉన్నతాధికారుల చేతులమీదుగా అవార్డు, ప్రశంసాపత్రం అందుకోనున్నారు. జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికకా వడంపట్ల మండలానికి చెందిన పలువురు ఉపాధ్యాయులు, ప్రజాప్రతి నిధులు, అభిమానులు అభినందన శుభాకాంక్షలు తెలిపారు.



## పోషకాహారమే మన ఆరోగ్యానికి పునాది

అద్దంకి, మేజర్‌న్యూస్: పోషకాహారమే మన ఆరోగ్యానికి పునాది అని ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పురుషోత్తమ అన్నారు. మండలంలోని తిమ్మాయపాలెం అంగన్వాడీ కేంద్రం వద్ద పోషకాహార వారోత్సవాలు గురువారం జరిగాయి. సూపర్వైజర్ ఇందిరా అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ప్రాథమిక పాఠశాల ప్రధానోపా ధ్యాయులు పురుషోత్తమ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. గర్భిణీ స్త్రీలు బాలింతలో మంచి పోషకాలు కలిగిన ఆహారాన్ని తీసుకోవాలని అప్పుడే పిల్లలు ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. మనం తినే ఆహార పదార్థాలే మన ఆరోగ్యాన్ని ప్రభావితం చేస్తాయన్నారు. అంగన్ వాడి కార్యకర్త తోకల కళ్యాణి, ఆయా ఉన్నారు.



## చౌక దుకాణదారుడిపై కేసు నమోదు

పిట్లలవానిపాలెం, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని భవనంవారి పాలెంలో చౌక ధరల దుకాణదారుడుపై సివిల్ సప్లై డిప్యూటీ తహసిల్దార్ ఫణి కుమార్ 6ఎ కేసు నమోదు చేశారు. మండలంలోని భవనం వారి పాలెం శివారు రెడ్డిపాలెం గ్రామంలో చౌక దుకాణదారుడు సి హెచ్ కుమారస్వామి రెడ్డి నిర్వహిస్తున్న 075 5010 నెంబర్ గల దుకాణంలో ఐదు గంటల బియ్యం 24 ప్యాకెట్ల చెక్కెర నిల్వలలో తేడాలు తనిఖీలలో బహిర్గతమవగా దుకాణదారుడు పై6 ఏ కేసు నమోదు చేశారు. భవనం వారి పాలెం వీఆర్వో నెహ్రూ తనిఖీలలో పాల్గొన్నారు.





# చెరువులు, వంకలు ఆక్రమణలను తొలగించాలి

## ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి

కనిగిరి,మేజర్‌న్యూస్: మున్సిపాలిటీ పరిధిలోని చెరువులు, వాగులు, నీటి ప్రవాహక కాలువల ఆక్రమణలు సత్వరమే తొలగించాలని ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అధికారులను ఆదేశించారు. మున్సిపల్ కార్యాలయంలో ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి ఆధ్వర్యంలో రెవెన్యూ, పోలీస్, ఇరిగేషన్, మునిసిపల్ శాఖల సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పెద్ద చెరువు అలుగు వాగు ప్రాంతాలలో జరిగిన ఆక్రమణలను గుర్తించి, వాటిని యుద్ధప్రాతిపదికన తొలగించి ఆక్రమణదారులపై కేసులు నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు. చెరువులు, వాగులు రక్షించడంలో అన్ని శాఖల అధికారులు సమన్వయంగా పని చేయాలన్నారు. వాగులు, వంకలలో నీటి ప్రవాహ మార్గాలు ఎక్కడా ఆగకూడదని ఆక్రమణలను తొలగించి, భవిష్యత్ తరాలకు శాశ్వత నీటి వనరులను కాపాడాలని అధికారులకు సూచించారు. ఆర్డీఓ కేశవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ రెవెన్యూ శాఖ రికార్డులు, మ్యాపులు ఆధారంగా అసలు సరిహద్దులు గుర్తించి, చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. డిఎస్పీ పి.సాయి ఈశ్వర్ యశ్వంత్ మాట్లాడుతూ ఆక్రమణదారులపై చట్టపరమైన చర్యలు కఠినంగా తీసుకుంటామని ఎవరు అడ్డంకులు సృష్టించినా పోలీస్ శాఖ తక్షణమే స్పందిస్తుందని స్పష్టం చేశారు. మున్సిపల్ కమిషనర్ పి.కృష్ణమోహన్ రెడ్డి మాట్లాడుతూ వాగు చుట్టుపక్కల అడ్డంకులను, ఆక్రమణలను తొలగించి, వాటి పునరుద్ధరణకు కృషి చేస్తామని తెలిపారు. తహసీల్దార్ రవికుమార్ మాట్లాడుతూ మండల సర్వేయర్‌తో చెరువులు, వాగుల ప్రవాహ మార్గాలను సర్వే చేసి, స్పష్టమైన మ్యాపింగ్ చేస్తామన్నారు. ప్రవాహానికి అడ్డుగా ఉన్న ఆక్రమణలు, అడ్డంకులను తొలగించి నీరు నిరాటంకంగా వెళ్ళేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్‌గా సయ్యద్ సాధిక్

మార్కాపురం రూరల్, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్‌గా నియమితులైన సందర్భంగా సయ్యద్ సాదిక్‌కు మార్కాపురం నియోజకవర్గ జనసైనికులు కలిసి గజమాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ప్రకాశం జిల్లా అధికార ప్రతినిధి శెట్టి వెంకటేశ్వర్లు, జనసేన నాయకులు పేరూరి రమేష్, షేక్ కాశింవలి( సోను), బి.కొండల్ ప్రజాపతి, షేక్ తాజ్ హుస్సేన్, డి.కాశిం, నిశనం పాపయ్య, దుమ్మని చందు, నరాల నాగార్జున, కంచర్ల రామాంజనేయులు గౌడ్, కూడాల సురేష్, జనసైనికులు షేక్ బాదుల్లా, షేక్ షకూర్, కాశింవలి, బాషా, కరీం, బాబావలి, ఇంతియాజ్ తదితరులు పాల్గొన్నారు.



# వినాయకునికి ప్రత్యేక పూజలు నిర్వహించిన గొట్టిపాటి లక్ష్మీ దంపతులు

వినాయకునికి ప్రత్యేక పూజలు నిర్వహించిన గొట్టిపాటి లక్ష్మీ దంపతులు

## గొట్టిపాటి లక్ష్మి దంపతులకు ఘన స్వాగతం పలికిన పసుపుగల్లు గ్రామస్తులు




ముండ్లమూరు మేజర్ న్యూస్. మండలంలోని పసుపుగల్లు గ్రామంలో వినాయక చవితి పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని టిడిపి ఆధ్వర్యంలో వినాయక ప్రతిమను ఏర్పాటుచేశారు. వినాయకునికి దర్శనీ నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి టిడిపి యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత సాగర్ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. గణపతి ఉత్సవాలలో తొమ్మిదో రోజు సందర్భంగా వినాయక స్వామికి అభిషేకాలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రజ లందరూ పాడి పంటలు అష్టైశ్వర్యాలు ఆయురారోగ్యాలు సుఖ సంతోషాలతో ఉండాలని విఘ్నేశ్వరుని కోరుకున్నట్లు కోరుకున్నట్లు డాక్టర్ లక్ష్మీ దంపతులు తెలిపారు. అనంతరం టిడిపి నాయకులు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని డాక్టర్ లక్ష్మీ దంపతులు ప్రారంభించారు. వినాయకుని మండపం వద్ద మహిళలు కోలాట ప్రదర్శనను నిర్వహించారు. వినాయకుడి మండపం వద్ద విద్యుత్ దీపాలతో కృష్ణుని రూపంలో ఉన్న ఎన్టీఆర్ బొమ్మను గ్రామ టిడిపి తెలుగుయువత ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో మండల టిడిపి మాజీ అధ్యక్షులు సోమేపల్లి శ్రీను, టిడిపి నాయకులు బిజ్జం సుబ్బారెడ్డి గుడాల సాంబశివరెడ్డి, వివిధ గ్రామాలకు చెందిన టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# హెల్త్ క్లినిక్ సెంటర్ సేవలు జాతీయస్థాయిలో గుర్తింపు



కొత్తపట్నం, మేజర్‌న్యూస్ : గ్రామీణ ప్రాంతాల్లో మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం నిర్దేశించిన హెల్త్ క్లినిక్ సెంటర్ లోని సిబ్బంది సేవలు జాతీయ స్థాయిలో గుర్తింపు పొందారు. వివరాల్లోకి వెళితే అల్లూరు ఒకటి అల్లూరు 2 రంగాయపాలెం హెల్త్ క్లిక్‌లో పనిచేసే ఎంఎల్ హెచ్పి సిహెచ్ఓ విధులు చక్కగా ఉన్నట్లు జాతీయ స్థాయిలో నిర్వహించిన సర్వేలో మంచి రాణింపు వచ్చాయి అందు నిమిత్తం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో డిఎంహెచ్ఓ వెంకటేశ్వరరావు చేతుల మీదుగా సిబ్బందికి సర్టిఫికెట్లు అందజేయడం జరిగింది. అల్లూరు 1 హెల్త్ క్లినిక్ సెంటర్ నందు సిహెచ్ఓ విధులు నిర్వహిస్తున్నాం బత్తల భారతి అల్లూరు 2లో త్రినాథ్ రంగాయపాలెంలో ని సిహెచ్ఓ ఝాన్సీ పనిచేస్తున్నారు. వారు రాసిన 500 పేజీల తో కూడిన 100 రికార్డులు లను మూడు రోజులపాటు ఎన్కాస్ బృందం పరిశీలించారు. ఓపి శాతం ఎన్ సి పి ఏఎంసీ పిఎంసి క్యాన్సర్ మెరుగైన వైద్యం అందించడం కోసం ఈ సర్వీస్ ఉపయోగపడుతుందన్నారు. హెల్త్ క్లినిక్ సెంటర్ నందు దాదాపు 105 రకాల మందులు 80 రకాల సేవలు గ్రామీణ ప్రాంత ప్రజలకు అందిస్తున్నారు. ఈ కార్యక్రమంలో డిపిఓ వాణిశ్రీ జిల్లా క్వాలిటీ మేనేజర్ కృష్ణ ప్రసాద్, మురళీకృష్ణ ఎన్సీపీ కోఆర్డినేటర్ భగీరథ కొత్తపట్నం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు బి. శ్రావ్యా డాక్టర్ మహేష్, యూడి సి చైతన్య, తదితరులు పాల్గొన్నారు.

# టిబి నిర్మూలకు కృషి చేద్దాం

## జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ వెంకటేశ్వర్లు



ఒంగోలు, మేజర్‌న్యూస్ : టిబీ అలర్ట్ ఇండియా ఎన్జీవో సంస్థ ప్రతినిధులు జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డా. టి. వెంటేశ్వర్లను మర్యాదపూర్వకంగా కలిశారు. టీబీ వ్యాధికి సంబదించిన పురోగతిపై చర్చించారు. రాష్ట్రాల్లో టిబి రోహిత్ పంచాయితీలను టిబి రహిత పంచాయితీలను ఎరుపాటు చేయడంమే లక్షంగా సంస్థ పని చేస్తుంది. ముఖ్యంగా ప్రకాశం జిల్లాలో మైనింగ్ స్టోన్ క్రషింగ్ కటింగ్, పాలిషింగ్ పరిశ్రమల్లో పనిచేయుచున్న కార్మికులలో ఊపిరితిత్తుల ఆరోగ్యాన్ని పెంపొందించే లక్ష్యంతో సంస్థ పనిచేస్తుంది అని తెలిపారు. స్థానిక ప్రభుత్వం, ప్రవేట్ ఆరోగ్య సంరక్షణ సావుకార్యాలతో స్రీనింగ్ రోగ నిర్ధారణ, సంరక్షణకు అనుసంధానం కోసం సమర్ధవంతమైన యంత్రాలను ఎరుపాటు చేయడం జరిగినది ప్రకాశం జిల్లాలోని చీమకుర్తి మద్దిపాడు, మార్కాపురంలోని మూడు టీబీ ట్రీట్మెంట్ యూనిట్లలో ప్రాజక్టు అమలు చేయబడుతుందని తెలిపారు. ఆరోగ్యశాఖాహాధికారి డాక్టర్ టి. వెంకటేశ్వర్లు జిల్లాలో టీబీ నివారణ కార్యక్రమం అమలు జరుగుచున్న వివరములను పవర్ పాయింట్ ప్రెసెంటేషన్ ద్వారా వివరించారు. ఈ కార్యక్రములో బ్రీత్ సేఫ్ 360 ప్రాజెక్ట్ ప్రతినిది డాక్టర్ అమర రెహమాన్ ఖాన్, డాక్టర్ బీట్రిస్ కురీబీ, ఫ్రొం స్టాప్ టీబీ పార్టనర్ షిప్ జనివా స్విజర్లాండ్, దాసరి రమేష్ ఎలీషా, ప్రదీప్ కుమార్, సుబ్బారావు, రత్నకుమారి, మాస్ మీడియా అధికారి డి.శ్రీనివాసులు పాల్గొన్నారు.

# క్విస్ ఇంజినీరింగ్ కళాశాలకు ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకింగ్

ఒంగోలు, మేజర్‌న్యూస్: ఒంగోలులోని క్విస్ ఇంజినీరింగ్ కళాశాల ఉన్నత విద్యాసంస్థల ర్యాంకింగ్ లో వరుసగా నాలుగో సారి సత్తాచాటింది. కేంద్ర విద్యాశాఖ గురువారం విడుదల చేసిన ర్యాంకింగ్స్ జాబితాలో క్విస్ ఇంజినీరింగ్ కళాశాల జాతీయస్థాయిలో 201 - 300 బ్యాండ్ లో నిలిచినట్లు విద్యాసంస్థల అధినేత డాక్టర్ నిడమానూరి సూర్య కల్యాణ్ చక్రవర్తి, ఎగ్జిక్యూటివ్ వైస్ ఛైర్మన్ డాక్టర్ శ్రీ గాయత్రి తెలియజేశారు. టీచింగ్, లెర్నింగ్, రీసెర్చ్ అండ్ ప్రొఫెషనల్ ప్రాక్టీస్, గ్రాడ్యుయేషన్ ఔట్ కమ్, క్వాలిటీ ఆఫ్ ఫ్యాకల్టీ తదితర అంశాలను పరిగణనలోకి తీసుకుని కేంద్ర విద్యాశాఖ ఈ ర్యాంకులు కేటాయిస్తుంది. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు



రిసెర్చ్ లో కూడా అద్భుతమైన శిక్షణ క్విస్ కళాశాల ఇస్తుందని సూర్య కల్యాణ్ చక్రవర్తి అన్నారు. ఎన్ ఐఆర్ఎఫ్ ర్యాంకింగ్స్ లో వరుసగా చోటు దక్కడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. క్విస్ కళాశాలలో విద్యార్థులకు అందిస్తున్న ప్రత్యేక ట్రైనింగ్ అండ్ ప్లేస్ మెంట్స్ శిక్షణ, రిసెర్చ్ వర్క్ తదితర అంశాలకుగాను రాష్ట్ర స్థాయిలో సైతం ఎన్నో అవార్డులను పొంది, ఉత్తమ కళాశాలగా నిలిచిందని ప్రిన్సిపల్ డాక్టర్ వై.వి. హనుమంతరావు అన్నారు.

# శింగుపల్లి రహదారి బురదమయం

పుల్లలచెరువు, మేజర్‌న్యూస్: మండలం శింగుపల్లి గ్రామ రహదారి దయనీయ స్థితిలో ఉంది. వర్షాల కారణంగా రోడ్డు మొత్తం బురదమయమై రాకపోకలు కష్టంగా మారుతున్నాయి. ఈ దారిలో వాహనదారులు జారి పడిపోతూ గాయపడుతున్న ఘటనలు తరచూ జరుగుతున్నాయి.గత ప్రభుత్వం ఈ సమస్యను పట్టించుకోలేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఎన్నిసార్లు విన్నవించినా స్పందన రాలేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. 'చిన్న పిల్లలు స్కూల్‌కి వెళ్లడమే కష్టమవుతోంది. రోగులు ఆస్పత్రులకు వెళ్లే పరిస్థితి మరింత





దయనీయంగా ఉంది' అని వారు వాపోతున్నారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం స్పందించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ముఖ్యంగా టీడీపీ ఇంచార్జ్ ఎరీక్షన్ బాబు అయినా వెంటనే స్పందించి చర్యలు తీసుకొని శింగుపల్లి రహదారి పనులు పూర్తి చేయాలని గ్రామస్థులు కోరుతున్నారు.



## గణనాథులకు నిమజ్జనోత్సవం



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: స్థానిక షిరిడి సాయిబాబా మందిరంలో గణేష్ నగర్, పీర్ల చావిటి కొలువైన గణేష్ నిమజ్జనోత్సవాలు ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా ప్రత్యేకంగా అలంకరించిన వాహనంపై గణనాథునిని మంగళవా యిద్యాలు, మేళ తాళాలలో మహిళల కోలాటం ఆనందోత్సహాల నడుమ పూలమాలతో స్వాగతం పలుకుతూ గణనాథుడి నిమజ్జనోత్సవం అంగరంగ వైభంగా అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. షిరిడి సాయిబాబు దేవస్థానం వద్ద గణనాథుని లడ్డూ పాట రూ.40వేలకు ముసుళ్లపల్లి రవి వేలం పాట ద్వారా సొంతం చేసుకున్నారు. కమిటీ నిర్వాహకులు అతనికి శాలువాతో సన్మానించారు. గ్రామోత్సవం నిర్వహించి సమీపంలో ఉన్న చెరువులో గణనాథుని నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



## ఉత్తమ ఉపాధ్యాయురాలికి అభినందన

భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: యూటీఎఫ్ రాష్ట్ర సంఘం ఆధ్వర్యంలో 2025 బాపట్ల జిల్లా ఉత్తమ ఉపాద్యాయినిగా ఎంపికైన ఓ. రోజా రమణి ని గురువారం భట్టిప్రోలు మండలం వెల్లటూరు ప్రాథమిక పాఠశాల నందు యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు అభినందించారు. ప్రభుత్వ పాఠశాలల పట్ల ఒక నమ్మకాన్ని సమాజానికి కలిగించడంలో ముఖ్య పాత్ర పోషించిన ఓలేటి రోజా రమణి అభినందనీ యురాలని తెలిపారు.ప్రతి ఉపాధ్యాయులు ప్రభుత్వ పాఠశాలలను రక్షించుకునే దానికోసం కృషి చేయాలని,గతంలో తను పని చేసిన అన్ని పాఠశాలల్లోనూ పిల్లల ఎన్రోల్మెంట్ పెంచడానికి,పాఠశాలకు వచ్చిన ప్రతి పిల్లవాడికి నాణ్యమైన విద్య అందించడానికి విశేషమైన కృషి చేశారని తెలిపారు.రోజారమణి కృషిని కొనసాగించాలని,మిగిలిన ఉపాధ్యాయులు కూడా వీరి కృషిని ఆదర్శంగా తీసుకొని ప్రభుత్వ పాఠశాలల బలోపేతం కొరకు పాటుపడాలని కోరారు.ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ ఉమ్మడి గుంటూరు జిల్లా మాజీ కార్యదర్శి యు.శ్రీనివాసరావు,యూటిఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి సురేష్ కుమార్,పాఠశాల ప్రధానోపాధ్యాయిని తదితరులు పాల్గొన్నారు.

## కూలీలకు ఉపాధి కల్పించటమే కూటమి లక్ష్యం





చెరుకుపల్లి, మేజర్‌న్యూస్: ఉపాధి కూలీలకు 100 రోజులు పని కల్పించి వారి జీవనోపాధిని మెరుగుపరచటమే కూటమి ప్రభుత్వం ధ్యేయం ఎస్ఆర్పీలు ఏ విజయభాస్కర్, వి కనకారావులు అన్నారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు ఎస్ ఎస్ ఏ ఏ టి డైరెక్టర్ జి శ్రీకాంత్ పర్యవేక్షణలో గురువారం చెరుకుపల్లి మండలంలోని కుంచలవారిపాలెం గ్రామంలో ఐఇసి బృందం ఉపాధి హామీ శ్రామికుల హక్కులు పథకాలు రాజీలేని అంశాల గురించి ఎంపిక చేయబడిన పనులు వాటి వివరాలు, సామాజిక తనిఖీ బృందం గ్రామసభ నిర్వహించింది. అనంతరం గ్రామంలో అవగాహన ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఆర్పీలు మాట్లాడుతూ ప్రజలకు వంద రోజులు పని కల్పించి జీవనోపాధిని మెరుగుపరచడమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, అందులో భాగంగానే గ్రామాల్లో ప్రజలను చైతన్య పరిచేందుకు గ్రామసభలు అవగాహన ర్యాలీలు నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కుంచలవారిపాలెం సర్పంచ్ కుంచల స్వామి రెడ్డి, గ్రామస్తులు, దొంతుబోయిన నాగేందర్ రెడ్డి, దొంతిపోయిన నాగ లింగేశ్వర్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి షేక్ గౌస్ రబ్బాని, ఏ పీ ఓ మాలతి ఫీల్డ్ అసిస్టెంట్ కుంచల శివ నారాయణ రెడ్డి, డిఆర్పీలు ఉపాధి హామీ శ్రామికులు తదితరులు పాల్గొన్నారు.

# వీధి కుక్కల నియంత్రణకు చర్యలు

కనిగిరి, మేజర్‌న్యూస్: పట్టణంలో వీధి కుక్కల సంచారం ఎక్కువ కావడంతో ప్రజలు మున్సిపల్ కమీషనర్ కృష్ణమోహన్ రెడ్డికి ఫిర్యాదు చేశారు. గురువారం పట్టణంలోని ఇందిరాకాలని, బి.సి కాలని,పాతూరు తదితర ప్రాంతాల్లో కుక్కలను పట్టివేతకు అధికారులు చర్యలు చేపట్టారు.ఈ సందర్భంగా కమీషనర్ కృష్ణమోహన్ రెడ్డి మాట్లాడుతూ శునకాల బెడద కారణంగా శునకాలను పట్టుకొనుటకు రెండు టీమ్ లను పిలిపించామన్నారు. ప్రజలు తమ వీధుల్లో కుక్కల బెడద ఉన్నదని ఫిర్యాదు చేయడంతో పట్టివేత కార్యక్రమం చేపట్టామన్నారు. ప్రత్యేక దళాల ద్వారా 180 శునకాలను పట్టించి నల్లమల అడవిలో వదిలి వేయనున్నట్లు తెలిపారు. కుక్కలను పట్టుకొనుటకు కొంత మంది అడ్డుపడుతున్నారని పట్టుకునే టీమ్‌లను ఇబ్బందులు పెడితే వారిపై చట్టరీత్యా చర్యలు



తీసుకుంటామని తెలిపారు. పట్టణంలో కుక్కల వలన ఇబ్బందులు పడుతున్న ప్రజలు ఆయా సచివాలయాల శానిటరీ సెక్రెటరీలకు తెలియచేయాలన్నారు. మన పట్టణం - మన బాధ్యతగా భావించి ప్రజలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ శానిటరీ ఇన్స్పెక్టర్ చెన్నకేశవులు, మునిసిపల్ సిబ్బంది, సచివాలయ శానిటరీ సెక్రెటరీలు పాల్గొన్నారు.

## రైతు సంఘం మహాసభలను జయప్రదం చేయండి



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: స్థానిక రైతు సంఘం కార్యాలయంలో ఈ నెల 20వ తేదీన పెద్ద దోర్నాల్లో ప్రాంతీయ మహాసభలు నిర్వహించనున్నట్లు మహాసభలు జయప్రదం చేయవలసిందిగా కోరుతూ రైతు సంఘం జిల్లా నాయకులు దగ్గుపాటి సోమయ్య తెలిపారు. రైతు సంఘం కార్యకర్తలతో కలిపి మహాసభల కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పశ్చిమ ప్రకాశంలో అత్యంత తీవ్రమైన వెనుకబడిన ప్రాంతం మార్కాపురం రెవిన్యూ డివిజన్ అన్నారు. జిల్లాలో మొట్టమొదటిగా కరువుకు గురి అవు తున్న ప్రాంతం ఎర్రగొండపాలెం నియోజక వర్గమని, నిరంతరం కరువు కాటకాలతో రైతులు అప్పులకు గురి అవుతున్నారు అన్నారు. వెలిగొండ ప్రాజెక్టు త్వరగా పూర్తి చేయాలని, వచ్చే వరద సీజన్ నాటికి నీటిని విడుదల చేయాలని, వెలుగొండ నిర్వాసితులకు ఆర్ఎన్ఆర్ ప్యాకేజీ చెల్లించాలని, మార్కాపురం జిల్లా ఏర్పాటును త్వరగా ప్రకటించాలని కోరుతూ పెద్దోర్నాల్లో రైతు సంఘం ప్రాంతీయ మహాసభలు నిర్వహించినట్లు వారు తెలిపారు. ఈ మహాసభలకు అధిక సంఖ్యలో రైతులు పాల్గొని జయప్రదం చేయాలన్నారు. ఈ మహాసభలకు రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. ప్రభాకర్ రెడ్డి పాల్గొననున్నట్లు తెలియజేశారు. కరపత్రం ఆవిష్కరించిన వారిలో రైతు సంఘం నాయకులు దుగ్గెంపూడి తిరుపతిరెడ్డి, గంగిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, వెన్న మల్లారెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు గోదా దావీదు పాల్గొన్నారు.



## యూరియా కొరత లేకుండా చూస్తాం: ఫరూక్

చెరుకుపల్లి, మేజర్‌న్యూస్: మండలంలో రైతులకు యూరియా కొరత లేకుండా చూస్తున్నాం అని మండల వ్యవసాయ శాఖ అధికారి ఫరూక్ అన్నారు. గురువారం మండలంలోని రాంబట్ల వారి పాలెం రైతు సేవ కేంద్రానికి 440 యూరియా బస్తాలు వచ్చాయి. గ్రామంలోని రైతులుకు, నాయకులకు తెలియపరిచి మండల వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టాదార్ పాస్ పుస్తకంలోని విస్తీర్ణం బట్టి ఒకటి లేదా రెండు యూరియా కట్టలు రైతులకు అందించామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బాపట్ల పార్లమెంట్ ఉపాధ్యక్షులు పిట్టు శ్రీనివాస్ రెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షులు పిట్టు రాఘవరెడ్డి, అలుమోలు చిరంజీవి రెడ్డి, సాంబ రెడ్డి, ఏఈఓ రామకృష్ణ, వి ఏ సరిత తదితరులు పాల్గొన్నారు.



## బాలికల పట్ల అసమానతలు విడనాడాలి

వేమూరు(భట్టిప్రోలు) మేజర్‌న్యూస్: సమాజంలో బాలికల పట్ల అసమానతలు విడనాడాలని వేమూరు సెక్టార్ ఐసిడిఎస్ సూపర్వైజర్ అమృతవాణి అన్నారు.గురువారం వేమూరు మండలం పెరవలి-4 అంగన్వాడి కేంద్రంలో మిషన్ శక్తి కార్యక్రమంలో భాగంగా జెండర్ సెన్స్‌టైజేషన్ కార్యక్రమం జరిగింది.ఈ సమావేశంలో అమృతవాణి మాట్లాడుతూ చిన్నతనం నుండే బాలురు మరియు బాలికలలో సమాన భావాన్ని పెంపొందించాలన్నారు.ఇంటి పనులు,వృత్తి పనులు అన్నీ సమాజంలో అందరి బాధ్యత అని ప్రోత్సహించాలన్నారు.మహిళలు,బాలికలపై ఉన్న లింగ వివక్షత పక్షపాత భావాలను తొలగించాలన్నారు.మహిళల యొక్క ఆర్థిక-సామాజిక సాధికారతలకు లింగ సమానత్వం ఎంత అవసరమో వివరించారు.మహిళలు,పురుషులు సమానంగా గృహ కార్యకలాపాలను పంచుకోవాలన్నారు.కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు మరియమ్మ, లక్ష్మి,పద్మ,తల్లులు,కిశోరి బాలికలు పాల్గొన్నారు.





## వ్యవసాయ రంగ పరిరక్షణ కోసం ఉద్యమించాలి

టంగుటూరు, మేజర్‌న్యూస్: వ్యవసాయ రంగ పరిరక్షణ కోసం ప్రజలంతా ఉద్యమించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కంకణాల ఆంజనేయులు పిలుపునిచ్చారు. టంగుటూరులో గురువారం జరిగిన వ్యవసాయ కార్మిక సంఘం సింగరాయకొండ, జరుగుమల్లి, టంగుటూరు మండలాల ప్రాంతీయ మహాసభ జరిగింది. ఈకార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్డాఖులుతూ పుచ్చలపల్లి సుందర్య్య 1936లో అలగానిపాడులో స్థాపించిన వ్యవసాయ కార్మిక సంఘం నేడు దేశ వ్యాప్తంగా విస్తరించి కోట్లాదిమంది కష్టజీవులు హక్కుల కోసం పోరాడుతుందని తెలిపారు. కరువు నుంచి కాపాడండి చేసిన పోరాటాలతో మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామి చట్టం వచ్చిందని తెలిపారు. నేటి పాలకులు ఈ చట్టాలను సక్రమంగా అమలుచేయకపోగా నిర్వీర్యం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు మోజస్ మాట్లాడుతూ వ్యవసాయ కార్మిక సంఘం అనేక పోరాటల చేసిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు తన్నీరు సుబ్బారావు, కౌలు రైతు మండల కార్యదర్శి ఎస్కెమేరాస్, ఎల్ఐసి ఏఓఐ నాయకులు బెజవాడ శివయ్య, టి.రాము, జి.అంకయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులే నవసమాజ నిర్మాతలు: అబ్దుల్ ఖాదర్



అద్దంకి, మేజర్‌న్యూస్: పుట్టంరాజు బుల్లెయ్య, రామలక్ష్మమ్మల ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాలు ప్రదానం ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా పుట్టంరాజు కళాక్షేత్రంలో పుట్టంరాజు బుల్లెయ్య, రామ లక్ష్మమ్మల ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాలు కార్యక్రమాన్ని గురువారం ఘనంగా నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షులుగా డా. యు. దేవపాలన వ్యవహరించగా, ముఖ్య అతిథిగా అద్దంకి యస్.టి.వో షేక్ అబ్దుల్ ఖాదర్, విశిష్ట అతిథులుగా బాపట్ల జిల్లా-2 అధ్యక్షులు రావుల బాపయ్య చౌదరి, కార్యదర్శి కరి కమలే శ్వరరావు పాల్గొన్నారు. సభా సమన్వయకర్తగా వారణాసి రఘురామశర్మ వ్యవహరించారు. ఈ సందర్భంగా ట్రస్టు తరపున పుట్టంరాజు శ్రీరామ చంద్రమూర్తి, శైలజలు పురస్కార గ్రహీతలకు వెయ్యి రూపాయల నగదు, నూతన వస్త్రాలు, ప్రశం సాపత్రం, మెమెంటోలను అందజేశారు. ప్రధానో పాధ్యాయురాలు ఇమ్మడిశెట్టి అనిత, గణితోపాధ్యా యుడు నారాయణం శ్రీనివాసాచార్యులు, సోషల్ ఉపాధ్యాయుడు కె.వి. పోలిరెడ్డి, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పొడపాటి కృష్ణారావు, సెకండరీ గ్రేడ్ టీచర్ కోట రామలక్ష్మమ్మ లకు పురస్కారాలు అందించారు. అతిథులు మాట్లాడు తూ, "ఉపాధ్యాయులే నవసమాజ నిర్మాతలు" అని, సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా ఈ పురస్కారాలు ఉపాధ్యాయుల సేవలకు లభించే గౌరవానికి ప్రతీక అని అభినందించారు. ఎలాంటి దరఖాస్తులు, సిఫార్సులు లేకుండా, ఉపాధ్యాయుల ప్రతిభను మరియు పనితీరును గుర్తించి ఈ పురస్కారాలు అందిస్తున్నామని ట్రస్టు ప్రతినిధి పుట్టంరాజు శ్రీరామచంద్రమూర్తి తెలిపారు. ఈ కార్యక్రమంలో చుండూరి మురళీసుధాకరరావు,నిమ్మరాజు నాగేశ్వరరావు, అడుసుమల్లి అనంత కోటేశ్వరరావు, నారాయణం బాలసుబ్రహ్మణ్యం, చప్పిడి వీరయ్య, కుందా సుబ్బారావు, కూరపాటి రామకోటేశ్వరరావు, కె.కు మార్, యు.రాజశేఖర్ మక్కెన వెంకటేశ్వర్లు ,లక్ష్మీ శ్రీనువాసరావు, యమ్.విష్ణు, సి. హెచ్. లక్ష్మీనారాయణ, జి.శ్రీనివాసులరెడ్డి, ఎలీషా తదితరులు పాల్గొన్నారు.



## ముండ్లమూరులో రిలే దీక్ష

ముండ్లమూరు, మేజర్‌న్యూస్: మండలంలో తాళ్లూరు, ముండ్లమూరు మండలాలను ప్రకాశం జిల్లాలోని ఉంచాలని రిలే దీక్ష చేపట్టారు. స్థానిక బస్టాండ్ సెంటర్ వద్ద గ్రామాల చెందిన ప్రజలు గురువారం రిలే దీక్ష నిర్వహించారు. రెండు మండలాలను మార్కాపురం జిల్లాలో కలిపితే ప్రజల తీవ్ర అసౌకర్యానికి గురవుతారని ప్రజల శ్రేయస్సును కోరి తాళ్లూరు, ముండ్లమూరు మండలాలను ప్రకాశం జిల్లాలోని ఉంచాలని కోరుతూ దీక్ష చేశారు. రాజకీయాలకు పార్టీలకు అతీతంగా ప్రజలు రిలే దీక్షలో పాల్గొన్నా రు. అనంతరం దర్శి సీఐ రామారావుకు వినతి పత్రమును బో దపాటి రామారావు, ముండ్లమూరు సొసైటీ అధ్యక్షులు మేదరమెట్ల నారాయణ, టిడిపి నాయకులు మేదరమెట్ల కొండలరావు, కుమ్మిత పేరా రెడ్డి పాల్గొన్నారు.

## ఘనంగా వినాయక విగ్రహ నిమజ్జనం



వెలిగండ్ల, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో నెలకొల్పిన వినాయక విగ్రహాలను 9వ రోజు నిమజ్జన కార్యక్రమం ఘనంగా నిర్వహించుకున్నారు. మండల పరిధిలోని కంకణంపాడు, వెలిగండ్ల, గన్నవరం, మొగల్లూరు, ఉమ్మడి చెరువు, నాగిరెడ్డిపల్లి, మరపుగుంట్ల, కొట్టాలపల్లి తదితర గ్రామాల్లో వినాయకుని విగ్రహాలను గురువారం గొల్లపల్లి చెరువు నందు నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల ప్రజలు వినాయక విగ్రహం కార్యక్రమంలో పాల్గొన్నారు. మండల కేంద్రమైన వెలిగండ్లలో లడ్డు పాట వేలం ఫ్రీగా గ్రామానికి చెందిన తాడువాయి సత్యనారాయణ లక్ష వెయ్యి రూపాయలకు పాట పాడిన దక్కించుకున్నాడు.



## విద్యుత్తు లైన్ సమస్యను పరిష్కరించిన చైర్మన్


దర్శి, మేజర్‌న్యూస్: దర్శి మున్సిపాలిటీ పరిధిలోని సాయి నగర్ నందు పర్యటించి ఇళ్ల మీదుగా వెళ్తున్న 11కేవీ విద్యుత్ లైన్ తొలగించి స్థానిక ప్రజలకు ఇబ్బంది లేకుండా మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య చేశారు. అలాగే స్థానికులు త్రాగునీటి సదుపాయం గురించి చందలూరు సబ్ స్టేషన్ నుండి సాధారణ విద్యుత్ సప్లై ఉండగా దర్శి పట్టణం సబ్ స్టేషన్ నుండి సప్లై ఇవ్వవలసినదిగా కోరగా త్వరలోనే సమస్యలు పరిష్కరిస్తామని మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ మహేష్, నాయకులు బత్తుల రామగిరి, శ్రీనాథ్, వెంగళ రత్తయ్య, సురేష్, అంజి తదితరులు పాల్గొన్నారు.




## శక్తి యాప్‌పై బాలికలకు అవగాహన

కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం మండలం పెదగొల్లపాలెం జిల్లా పరిషత్ హైస్కూల్ లోని బాలికలకు శక్తి యాప్ ,గుడ్ టచ్ బాడ్ టచ్ చైల్డ్ హెల్ప్ లైన్ ,లైంగిక వేధింపులు,సైబర్ నేరాలపై శక్తి పోలీస్ ఎస్ ఐ అనిత అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు పత్తిపాటి సుభాషిణి, ఉపాధ్యాయులు ఆదంబి, శ్రీనివాసరావు, బాపూజీ రెడ్డి,దత్, వెంకటేష్ ,పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# శ్రీకాంత్ సేవలు అభినందనీయం



భట్టిప్రోలు,మేజర్ న్యూస్: ప్రజలకు సంబంధించిన నిధులను వినియోగం చడంలోను,ప్రజలకు పాలనా పరమైన విషయాల్లో మంచి పరిపక్వత సాధించడంలో గోన్నాబత్తుల శ్రీకాంత్ మంచి పరిణితి చెందిన వ్యక్తి అని వేమూరు నియోజకవర్గం జనసేన పార్టీ సినియర్ నాయకులు సోమరౌతు బ్రహ్మం కోనియాడినారు.గురువారం భట్టిప్రోలు విలే కరులతో మాట్లాడుతూ శ్రీకాంత్ ఆంధ్రప్రదేశ్ సొసైటి ఫర్ సోషల్ ఆడిట్ అకౌంట్ బులిటి ఆండ్ ట్రాన్స్ పెరెన్సీ (ఏపి శాట్)మేనేజింగ్ డైరెక్టర్ గా ప్రస్తుతం విధులను నిర్వహిస్తున్నా రన్నారు. పంచాయతీ నిధులను ఏలాంటి దుర్వి నియోగం కాకుండా ప్రజలకు ఉపయోగపడే విధంగా,వున్న నిధులను సద్వినియోగం చేసుకోవాలని ప్రజలను చైతన్యవంతులను చేయడానికి అహర్నిశలు శ్రమిస్తున్న గోప్ప దార్శనికుడు శ్రీకాంత్ అని తెలియ జేశారు.గత నెల 31 వ తేదిన వరల్డ్ లీడర్స్,ఆక్స్ ఫర్డ్ యూనివర్సిటీ లో నిర్వహించిన సమ్మిట్ లో పబ్లిక్ ట్రాన్స్ పరెన్సి,గవర్నర్స్ లీడర్ షిప్ అవార్డుకు ఎంపికయ్యార నితెలిపారు.తెలుగు వాడైన శ్రీకాంత్ ఈ అవార్డుకు ఎంపిక కావడం నిజంగా మన రెండు రాష్ట్రాల తెలుగు ప్రజల ఖ్యాతిని ప్రపంచానికి తేలియజేసిన అనితరసాధ్యం కానీ దానిని సుసాధ్యం చేయటం మన అందరికీ గర్వకారణంగా శ్రీకాంత్ నిలిచారని బ్రహ్మం ఆనందం వ్యక్తంచేశారు. భవిష్యత్తులో ఇంకా ఎన్నో ఉన్నతమైన పురస్కారాలు సాధించి భారతదేశానికి పేరు ప్రఖ్యాతులు తీసుకురాగలదిట్ట అని శ్రీకాంత్ సేవలను కొనియాడారు.

# యాజలిలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు




కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం మండలం యాజలి జిల్లా పరిషత్ హైస్కూల్ లో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పిం చారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సుగుణమ్మ, ఉపాధ్యాయులు కె.శ్రీనివాసరావు, పి.సుబ్బారెడ్డి, నాగమల్లేశ్వరి, ఐ. శ్రీనివాసరావు, డి.భాస్కరరావు, ఎన్ రామ్మోహన్ రావు,జి.నరసింహారావు,పి.శ్రీహరి,బి.వరలక్ష్మి, వెంకటరావు,మాదవిలత, ఎన్. రజిత,జి.జాన్, ఎస్.అరోను, ఎం.మెర్సీ,మీనా,కొటేశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

# బాల్య వివాహాలు అనర్థాలకు మూలం



టంగుటూరు, మేజర్‌న్యూస్: బాల్య వివాహాలు అనర్థాలకు మూల మనిసార్డ్స్ స్వచ్ఛంద సేవా సంస్థ సోషల్ వర్కర్ ఎన్ బాలకాశమ్మ పేర్కొన్నారు. మండలంలోని కారుమంచి గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల నందు గురువారం విద్యార్థిని విద్యార్థులకు బాలివివా హాలపై అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ బాల్య వివాహాల వలన కలిగే అనర్థాలు గురించి వివరించి, బాల్యవివాహాలు జోలికి పోకుండా ప్రతి ఒక్కరూ బంగారు భవిష్యత్తు కలిగి ఉండాలని తెలిపారు. పాఠశాలలో చదివే విద్యార్థిని విద్యార్థులు పాఠశాలకు రాకుండా మానుకోకుండా ఉండా లని ప్రతి ఒక్కరూ చక్కగా చదువుకొని ఉన్నత స్థానానికి ఎదగాలని తెలిపారు. ఈ కార్యక్ర మంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు, సఖి సెంటర్ కౌన్సిలర్ స్పందన, హెచ్ఐవి, ఎన్జీవో ప్రతినిధులు పాల్గొన్నారు.

## దృష్టి లోపం గల దివ్యాంగులకు ఎంపిసి, బైపిసి కోర్సులు

**- మంత్రి లోకేష్ చొరవతో జీఓ విడుదల**

అమరావతి, మేజర్‌న్యూస్: దృష్టిలోపం దివ్యాంగ విద్యార్థుల భవిష్యత్తుకు అడ్డు కాకూడదని, వారికి మిగిలిన విద్యార్థులతో సమానంగా అవకాశాలు కల్పించడానికి మంత్రి నారా లోకేష్ ప్రత్యేకంగా చొరవ చూపారు. దృష్టి లోపం గల దివ్యాంగ విద్యార్థులకు ఈ విద్యా సంవత్సరం నుంచి ఇంటర్మీడియట్‌లో ఎంపీసీ, బైపీసీ కోర్సులు చదవడానికి అవకాశం కల్పించాలని నిర్ణయించారు. ఈ మేరకు కళాశాల విద్యాశాఖ జీఓ 278 జారీ చేసింది. తమకు సైన్స్ కోర్సుల్లో అవకాశం కల్పించాలని దృష్టిలోపం గల విద్యార్థులు రాష్ట్ర విద్యాశాఖ మంత్రి లోకేష్‌కు విన్నవించారు. దివ్యాంగుల మనోభావాలను తెలుసుకున్న లోకేష్ వారి విన్నపాన్ని పరిశీలించాల్సిందిగా విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. ప్రాక్టికల్స్ పరీక్షలకు ఆ విద్యా ర్థులు హాజరుకావడం కష్టమని అధికారులు తెలిపారు. అం దుకు ప్రత్యామ్నాయంగా వారికి లఘురూప ప్రశ్నలు ఇచ్చి ఎసెస్‌మెంట్ చేయాల్సిందిగా మంత్రి లోకేష్ సూచించారు. ఈ మేరకు విధివిధానాలతో జీఓ విడుదలైంది. తమ మనోభావాలను గౌరవించి సైన్స్ కోర్సుల్లో అవకాశం కల్పించిన లోకేష్‌కు దృష్టిలోపం గల దివ్యాంగులు కృతజ్ఞతలు తెలిపారు. గతంలోకి ఐఐటీల్లో ప్రవేశానికి దివ్యాంగ విద్యార్థులకు సమస్య తలెత్తినపుడు మంత్రి లోకేష్ చొరవ చూపి ప్రత్యేక జీఓ విడుదల చేయించారు.

## ట్రాక్టర్ బోల్తా పడి డ్రైవర్ మృతి



బల్లికురవ, మేజర్‌న్యూస్: ట్రాక్టర్ బోల్తా పడి డ్రైవర్ మృతి చెం దిన సంఘటన బల్లికురవ మండలం వైద నలో గురువారం జరిగింది. బల్లికురవ ఎస్ఐ వై.నాగరాజు చెప్పి న వివరాల మేరకు ఎస్ఎల్ గుడి పాడు గ్రామ పరిధిలోని సుజాతన గర్ కాలనీకి చెందిన ఆంధ్ర రామ కృష్ణ గురువారం వైదన చెరువు వద్ద ట్రాక్టర్ నడుపుతూ ప్రమాదవశాత్తు ట్రాక్టర్ బోల్తా పడి గాయాలయి మృతి చెందాడు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## విద్యుత్తు ఘాతానికి కౌలు రైతు మృతి



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: విద్యుత్ షాక్ తో మండలంలోని పెద పులివర్రు గ్రామానికి చెందిన రైతు విద్యుత్ ఘాతంతో మృతి చెందారు. భట్టిప్రోలు ఎస్ ఐ.ఎం శివయ్య తెలిపిన వివరాల ప్రకారం పెద్దపులి వర్రు గ్రామం నివాసి వాకా శరత్(26)ఐదు యకరాల వ్యవసా య భూమిని కవులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నా డన్నారు.గురువారం వరి చేనుకు విద్యుత్తు మోటార్ తో నీటిని పెట్టే క్రమంలో మోటార్ ను స్విచ్ ఆఫ్ చేయటానికి పొలం వద్దకు వెళ్లి షాక్ గురై అక్కడికక్కడే మృతి చెందాడు.తన భార్య వాకా కల్పన ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి,పోస్టుమార్టం నిమిత్తం రేపల్లె ప్రభుత్వ వైద్యశాలకు తరలించినట్లు ఎస్సై తెలిపారు.మృతుడికి ఒక కుమార్తె,భార్య కలరు.జరిగిన సంఘటనతో గ్రామంలో విషాద చాయలు అలు అలుముకున్నాయి.

# ఎమ్మెల్యే గుమ్మనూరు రైతు నేతలకు క్షమాపణ చెప్పాలి

**– రైతు, ప్రజా, కార్మిక సంఘాలు డిమాండ్ –**



ఒంగోలు, మేజర్‌న్యూస్:అదిరింపులు, బెదిరింపులతో రైతు సంఘాల నాయకులెవరూ భయపడరని ఇప్పటికైనా బుద్ధి తెచ్చుకుని ప్రజానేతలకు క్షమాపణ చెప్పాలని రైతు, కౌలు రైతు, వ్యవసాయ కార్మిక సంఘాల నాయకులు గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరామ్‌ను హెచ్చరించారు. బలవంతపు భూ సేకరణను రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు వ్యతిరేకిస్తున్నారని, ప్రభుత్వం నిరంకుశంగా కార్పొరేట్ కంపెనీలకు భూములు అప్పగించేందుకు సాగిస్తున్న ప్రయత్నాలను ఆపాలని రైతు వ్యవసాయ కార్మిక సంఘాల నేతలు రాష్ట్రంలో అనేక ప్రాంతాల్లో పర్యటిస్తున్నారని ఈ సందర్భంగా నాయకులు తెలిపారు. అనంతపురం జిల్లా గుంతకల్లు నియోజకవర్గం గుత్తి ప్రాంతంలో పర్యటిస్తున్న సందర్భంలో స్థానిక ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం ప్రజానేతలను దుర్భాషలాడటాన్ని ఖండిస్తూ గురువారం స్థానిక సాగర్ హొటల్ సెంటర్లో నిరసన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా కార్యదర్శి పమిడి వెంకటరావు మాట్లాడుతూ ప్రజలను ఒప్పించి భూములు సేకరించాల్సిన ప్రభుత్వాలు మాఫియా గ్యాంగ్‌ను తయారు చేసి ప్రజలను భయపెట్టడం ద్వారా సేకరించాలనుకోవడం అవివేకం అని అన్నారు. ఇలాంటి వ్యాఖ్యల తోటి ఏ ఉద్యమం వెనక్కి పోదని తక్షణమే తన వ్యాఖ్యలను ఎమ్మెల్యే వెనక్కి తీసుకొని క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఎస్.కె మాబు, సిఐటియు జిల్లా అధ్యక్షులు కాలం సుబ్బారావులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు జుజ్జూరి జయంతి బాబు, కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి వి.బాలకోటయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు నెరుసుల వెంకటేశ్వర్లు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పట్టణ పౌర సంఘాల సమాఖ్య నాయకులు జీ. రమేష్, ప్రజా సంఘాల నాయకులు బెజవాడ శ్రీనివాసులు, కనపర్తి సుబ్బారావు, కంకణాల వెంకటేశ్వర్లు, వి. మోజెస్, ఉబ్బ వెంకటేశ్వర్లు, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి బి. రఘురాం, బంకా సుబ్బారావు, పూసపాటి వెంకటరావు, సిహెచ్ వినోద్, టి. తిరుపతిరావు, బి. వీరాస్వామి తదితరులు పాల్గొన్నారు.

## రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో టీచర్స్ డే వేడుక



పంగులూరు, మేజర్ న్యూస్: రోటరీ క్లబ్ ఆఫ్ పంగులూరు ఆధ్వర్యంలో టీచర్స్ డే వేడుకలను నిర్వహిస్తున్నట్లు పంగులూరు రోటరీ క్లబ్ అధ్యక్షులు డాక్టర్ బి.వీరనారాయణ తెలిపారు. శుక్రవారం మండల కేంద్రం పంగులూరు లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్నం రెండు గంటలకు రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో టీచర్స్ డే నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థుల ఉన్నతి కోసం నిరంతరం కృషి చేసే పలువురు ఉపాధ్యాయులను సన్మానించనున్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన టాలెంట్ టెస్ట్ పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేస్తామని, రోటరీ క్లబ్బు అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ బి వీరనారాయణ, రాయిని రామారావు తెలిపారు. ఈ కార్యక్రమానికి అందరూ హాజరుకావాలని కోరారు.

## ట్రాక్టర్ బోల్తా పడి డ్రైవర్ మృతి



బల్లికురవ మేజర్ న్యూస్:ట్రాక్టర్ బోల్తా పడి డ్రైవర్ మృతి చెందిన సంఘటన బల్లికురవ మండలం వైదనలో గురువారం జరిగింది. బల్లికురవ ఎస్ఐ వై.నాగరాజు చెప్పిన వివరాల మేరకు ఎస్ఎల్ గుడిపాడు గ్రామ పరిధిలోని సుజాతనగర్ కాలనీకి చెందిన ఆంద్ర రామకృష్ణ గురువారం వైదన చెరువు వద్ద ట్రాక్టర్ నడుపుతూ ప్రమాదవశాత్తు ట్రాక్టర్ బోల్తా పడి గాయాలయి మృతి చెందాడు.ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## పేస్ ఇంజినీరింగ్ కళాశాలలో డివోప్స్ నైపుణ్య కోర్సు



ఒంగోలు, మేజర్‌న్యూస్: నగరంలో పేస్ ఇంజనీరింగ్ కళాశాలలో డివోప్స్ నైపుణ్య కోర్స్ విజయవంతంగా నిర్వహించబడింది. ఈ ప్రత్యేక నైపుణ్య కోర్సులో నాలుగవ సంవత్సరం ఏఐ, డిఎస్ విభాగం విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని, తమ జ్ఞానాన్ని విస్తరించుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎన్.కె.వి. రాజేష్, క్లౌడ్ అండ్ డివోప్స్ నిపుణులు, సి.ఐ.టి.ఎస్ హైదరాబాద్, తెలంగాణ నుండి విచ్చేశారు. ఆయన తన ప్రసంగంలో డివోప్స్ రంగంలోని తాజా పరిజ్ఞానం, ఆధునిక టూల్స్ మరియు కెరీర్ అవకాశాలపై విద్యార్థులకు విలువైన సూచనలు అందించారు. ఈ సందర్భంగా కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ డాక్టర్ మద్దిశెట్టి శ్రీధర్, డివోప్స్ నైపుణ్యం కలిగిన వారికి ప్రస్తుతం ఐటి పరిశ్రమలో ఉన్న అధిక డిమాండ్, అలాగే స్టార్టప్‌లు మరియు రీసెర్చ్ ప్రాజెక్టుల్లో ఉన్న అవకాశాల గురించి వివరించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జివికే మూర్తి, కోఆర్డినేటర్ కె. శివకృష్ణ, ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించడానికి కృషి చేసిన అధ్యాపక బృందం, పాల్గొన్న విద్యార్థులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు చురుకుగా పాల్గొని డివోప్స్ పై లోతైన అవగాహన సాధించారు.

## ఉత్తమ ఉపాధ్యాయురాలిగా యు.సత్య అనసూర్య



కొమరోలు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని కొమరోలు గ్రామ పంచాయతీ, గోపాలునిపల్లె మండల ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయు రాలుగా పనిచేస్తున్న యు.సత్య అనసూర్య జిల్లా ఉత్తమ ఉపాధ్యాయురాలిగా ఎంపికైంది. ఉత్తమ ఉపాధ్యాయురాలుగా ఎంపికైన సత్య అనసూర్య, నేడు జిల్లా కేంద్రంలో కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకోనున్నట్లు తెలియజేశారు.

## అనుమానస్పదస్థితిలో యువకుడి మృతి

**హారీస్ పేటలో ఘటన**

**మృతదేహం చీరాల ఏరియా వైద్యశాలకు తరలింపు**





చీరాల, మేజర్‌న్యూస్: యువకుడు అనుమానాస్పద స్థితిలో మృతి చెంది చిల చెట్లలో కనిపించిన సంఘటన పట్టణంలోని హారిస్ పేటలో గురువారం వెలుగు చూసింది. అందిన వివరాల మేరకు.. పట్టణంలోని హరీస్ పేటలో నివాసం ఉంటున్న పేర్లి కోటేశ్వరరావు (40) పెయింట్ పనిచేస్తూ జీవనం సాగిస్తున్నారు.అయితే ఏం జరిగిందో తెలియదు కానీ అదే పేటలో చిలచెట్ల మధ్యలో శవమై స్థానికులకు కనిపించాడు. ఇక్కడ నాతో భయభ్రాంతులకు గురైన స్థానికులు వెంటనే సమాచారాన్ని పోలీసులకు అందజేశారు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని క్షుణ్ణంగా పరిశీలించి చుట్టుపక్కల వారిని విచారించారు. ఉద్దేశాన్ని పోస్టుమార్టం నిమిత్తం చీరాల ఏరియా వైద్యశాలకు తరలించారు కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మృతుడుకు భార్య పిల్లలు ఉన్నారు.

## ఎరువుల కృత్రిమ కొరత సృష్టిస్తే ఉపేక్షించేది లేదు

పొదిలి, మేజర్‌న్యూస్: ఎరువుల కృత్రిమ కొరత సృష్టించి రైతులను ఇబ్బంది కలిగిస్తే ఉపేక్షించేది లేదని సిఐ టి వెంకటేశ్వర్లు హెచ్చరించారు. గురువారం స్థానిక సర్కిల్ కార్యాలయంలో పట్టణంలోని ఎరువుల దుకాణాల యజమానులతో సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. ఎరువుల కృత్రిమ కొరత సృష్టించి రైతులకు అధిక ధరలకు అమ్మితే చట్టబద్ధమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఎరువుల దుకాణాల యజమానులు తప్పనిసరిగా స్టాక్ రిజిస్టర్ ను అమలు చేయాలన్నారు. ఎరువుల దుకాణాల యజమానులు నిబంధనలకు అనుగుణంగా వ్యాపారాలు చేసుకోవాలని సూచించారు. లేకుంటే కఠిన చర్యలు తప్పని హెచ్చరించారు. సమావేశంలో ఎస్సై వి వేమన, పట్టణంలోని ఎరువుల దుకాణాల యజమానులు పాల్గొన్నారు.



## అక్రమ ఎరువుల రవాణాకు పాల్పడితే చర్యలు: సిఐ



నాగులుప్పలపాడు, మేజర్‌న్యూస్ :మండల పరిధిలోని అమ్మనబ్రోలు, నాగులుప్పలపాడు, ఉప్పుగుండూరు, తిమ్మసముద్రం మొదలైన గ్రామాల్లో ఉన్న విక్రయ విక్రయదారులతో, మండలంలోని రైతులతో, గ్రామస్తులతో సిఐ ఎన్. శ్రీకాంత్ బాబు సమావేశం అయ్యారు. సమావేశమై ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా జరుగుతున్న అక్రమ ఎరువుల రవాణా, మోతాదుకు మించి వాడుతున్న ఫెర్టిలైజేషన్ గురించి వారితో మాట్లాడారు. నిబంధనలకు అణుగుణంగా క్రయవిక్రయాలు జరపాలని తెలియపరచి, వీటి యజమానులు సంబంధిత రికార్డులను సరిగా మెయింటైన్ చేయాలని సూచించడం జరిగింది. అదేవిధంగా రైతులకు ఎటువంటి అపోహలకి రూమర్స్‌కి నమ్మవద్దని, ఏదైనా సమస్య ఉంటే దాన్ని నేను తప్పనిసరిగా పోలీసు దృష్టికి తీసుకురావాలని తెలిపారు. అదేవిధంగా ఈ సమావేశంలో సైబర్ క్రైమ్ ద్వారా రైతులు ఎట్ల నష్టపోతారు వివరించి, సైబర్ నేరగాళ్ల వలలో పడవద్దని తెలిపారు. ఈ సమావేశంలో నాగులుప్పలపాడు ఎస్ఐ రజియా సుల్తానా, అగ్రికల్చర్ ఏవో, మండల పరిధిలో ఉన్నటువంటి మహిళా పోలీసులు కూడా పాల్గొన్నారు.

## ఎస్ఎస్ఎన్‌లో సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన




ఒంగోలు, మేజర్‌న్యూస్ : నగరంలోని మంగమూరు రోడ్డులో ఎస్ఎస్ఎన్ డిగ్రీ కళాశాలలో గురువారం సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. కళాశాల డైరెక్టర్ వై. సత్యనారాయణరెడ్డి పర్యవేక్షణలో జరిగింది. అతిథులుగా టి.హేమంత్, ఎస్కె రియాజ్‌లు విచ్చేశారు. ఈ కార్యక్రమంలో టి. హేమంత్ మాట్లాడుతూ కంప్యూటర్లు, నెట్ వర్క్‌లు, డిజిటల్ పరికరాలను ఉపయోగించి డబ్బు సంపాదించడం, వ్యక్తులతో సంస్థలను సమాచారాన్ని దొంగలించడం ప్రైవసీని ఉల్లంఘించడం వంటి నేరాలు జరుగుతున్నాయి. వాటి పట్ల జాగ్రత్త వహించాలని సూచించారు. ఈకార్యక్రమంలో ఎస్కె రియాజ్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు టి. రాజేంద్రబాబు, పి. నీలిమ, పి. రవితేజ, ఎస్కె నిరూషా, అధ్యాపకులు ఆర్. జోసఫ్, వై. పూర్ణచంద్రరావు, కె. చిరంజీవి, వైస్ ప్రిన్సిపల్ టి.రాజశేఖర్‌రెడ్డి, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

## ఈనెల 6 నుంచి ప్రజానాట్యమండలి జిల్లా స్థాయి శిక్షణ శిబిరాలు

చీమకుర్తి, మేజర్‌న్యూస్: కళ ప్రజల కోసం ప్రగతి కోసం అనే నినాదంతో ప్రజానాట్యమండలి పనిచేస్తుంది విదేశీ టీవీ సినిమాల విష సంస్కృతికి వ్యతిరేకంగా ప్రత్యామ్నాయ సంస్కృతికోద్యమ నిర్మాణానికి వినూత్న కార్యక్రమాలు నిర్వహిస్తుంది. చీమకుర్తిలో ప్రజానాట్యమండలి జిల్లా స్థాయి శిక్షణ శిబిరం సెప్టెంబర్ 6 7 8 చీమకుర్తిలో దాచూరి రామిరెడ్డి భవనంలో నిర్వహిస్తుంది. ఈ శిక్షణ శిబిరంలో దేశభక్తి అభ్యుదయ జానపద పాటలు డప్పుల దరువులు నిత్య రూపకాలు కళారూపాలకు శిక్షణ ఇవ్వటం జరుగుతుంది కావున జిల్లా ప్రజా కళాకారులందరూ పాల్గొనవలసిందిగా ప్రజానాట్య మండలి జిల్లా కార్యదర్శి పొత్తూరి సురేష్ కోరారు.

## ప్రజాశక్తి సీనియర్ రిపోర్టర్ వల్లి సాహెబ్ ఆకస్మిక మృతి

ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఎర్రగొండపాలెం ప్రజాశక్తి సీనియర్ రిపోర్టర్ షేక్ వల్లి సాహెబ్ ఆకస్మిక గుండెపోటుతో గురువారం మరణించారు. గత 30 సంవత్సరాలుగా ప్రజాశక్తి దినపత్రికలో పనిచేస్తున్నారు. స్వతహాగా ఆర్ఎంపీ డాక్టర్ అయిన వల్లి సాహెబ్ చుట్టుపక్కల ప్రాంతాలలో ఎంతో మందికి వైద్య సహాయం అందించాడు. ప్రజా సమస్యలపై అనేక వార్తలను ఆయన వెలుగులోకి తెచ్చారు. కష్టజీవులకు అండగా నిలిచాడు. ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ లోను ఆయన క్రియాశీలకంగా వ్యవహరించారు. ఆయన మృతికి జర్నలిస్టు సంఘాలు, రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాల నాయకులు సంతాపం తెలుపుతున్నారు. ఏపీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వి భక్తవత్సలం, మాజీ ప్రకాశం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గొట్టిపాటి నాగేశ్వరరావు, ఎస్ వి బ్రహ్మం, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కరిముల్లా, దాసరి సునీల్, ట్రెజరర్ కోటయ్య, ప్రజాశక్తి స్టాఫ్ రిపోర్టర్ రాజు, సంతాపం వ్యక్తం చేశారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు.